



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 4 నవంబర్ 2025; పేజీలు 12




# కాటేసిన కంకర....



రోడ్డుపై మృతదేహాలు

- మీర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన టిప్పర్
- నుజ్జు నుజ్జు అయిన ఆర్టీసీ బస్సు టిప్పర్
- కంకర కింద ఊపిరాడక 18 మంది దుర్మరణం, చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ప్రమాదంలో 23 మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం
- మృతుల్లో 10 మంది మహిళలు 8 మంది పురుషులు ఒక చిన్నారి
- ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో పాటు టిప్పర్ డ్రైవర్, మహిళలు మృతి
- గాయపడ్డ వారిలో 11 మందిని వికారాబాద్, మిగతావారు చేవెళ్లలో చికిత్స
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు



మృతి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు

4,5 లో



ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు

రంగారెడ్డి/చేవెళ్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) :

## మత్స్య కారుల సంక్షేమం దిశగా

# చేప పిల్లల పంపిణీ

రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 03):** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మిగతా 3లో

## మిర్జాగూడ బస్సు ప్రమాదంలో మరణించిన

# కుటుంబాల్లో ఎక్కడ చూసిన తీవ్ర విషాద ఛాయలు

- వారివారి కుటుంబాల్లో తల్లడిల్లుతున్న రోధనలు.
- ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతితో అందరిలో కన్నీళ్ల పర్వం.
- బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారిలో తాండూరు ప్రాంతం వారే 13 మంది
- వారివారి ఇళ్లకు చేరిన మృతదేహాలు.



**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 03):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విషాద కన్నీళ్లు పెట్టించిన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మిర్జాగూడ దగ్గర సోమవారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో ఎక్కడ చూసినా విషాద కన్నీళ్లు నెలకొన్నాయి. ఈ ప్రమాదంలో 19 మంది మృతి మిగతా 3లో



# పచ్చని చెట్లకు 'కరెంటు' కాటు

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) : హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారి నీడనిస్తున్నాయి. అయితే కొన్ని చోట్ల మాత్రం అవి కరెంటు సరఫరాకు ఆటంకంగా మారి నేలకొరుగుతున్నాయి. నోముల నుండి మంచాల , ఆరుట్ల వెళ్లే దారిలో ఉన్న మొక్కలు విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్నాయనే సాకుతో.. విద్యుత్తు అధికారులు వాటిని మొదళ్ల వరకు నరికి వేస్తున్నారు. ఇలా నీడనిచ్చే చెట్లను నరికి వేయడం పట్ల ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లను సంరక్షించాల్సిన అధికారులే బాధ్యత రాహిత్యంగా నరికి వేయించడం సరికాదని , ఇలాంటి చర్యల వల్ల ప్రజాధనం వృధా అవ్వడమే కాకుండా పర్యావరణానికి హాని జరిగే అవకాశం ఉందని అంటున్నారు. మొక్కలు నాటేటప్పుడే విద్యుత్తు తీగలు లేనిచోట నాటేలా ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.



# ప్రభుత్వ శాఖల పనితీరును పట్టించుకునేవారే లేరా..?

- మండలాభివృద్ధిలో కీలకభూమిక పోషించే ఎంపిఓ సెలవుపై ఉండి, ఎంపిడిఓ మధ్యాహ్నం దాటినా కార్యాలయానికి రాకపోవడం విడ్డూరం
- కనీసం నెలకు ఒకమారైనా మండలానిన సందర్శించని మాడ్గుల మండల ప్రత్యేక అధికారి
- అడిగేవారు లేక ఇష్టారీతిగా విధులకువచ్చిపోతున్న ప్రభుత్వశాఖల అధికారులు, ఉద్యోగులు
- ప్రజాప్రతినిధులు లేక ప్రత్యేక అధికారుల పాలనలో కుంటుపడుతున్న గ్రామాల అభివృద్ధి
- కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవచూపి విధులపట్ల అలసత్వం వహించే ఉద్యోగులు, అధికారులపై చర్యలు చేపట్టాలని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ విజ్ఞప్తి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): రంగారెడ్డి జిల్లాలో మారుమూల ప్రాంతమైన మాడ్గుల మండలంలోని ప్రభుత్వశాఖల పనితీరును పట్టించుకునే వారే కరువయ్యారని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ అన్నారు. గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపి, జడ్‌పిటిసిల పదవీకాలం ముగిసి గడిచిన రెండేళ్ళ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాభివృద్ధి కుంటుపడడంతో పాటు ప్రజాసమస్యలు పెరిగి పోయినట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు తన సొంత పనులపై సోమవారం మధ్యాహ్నం 12-50 గంటల సమయంలో మాడ్గుల మండల పరిషత్ కార్యాలయాన్ని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ సందర్శించారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ మహాలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ మాధవి, కంప్యూటర్ ఆపరేటర్ శివ, సిబ్బంది మాత్రమే మండల పరిషత్ కార్యాలయంలో ఉండగా ఎంపిఓ సెలవుపై ఉన్నట్లు, ఎంపిడిఓ సెక్రటేరియట్‌లో మీటింగ్‌కు వెళ్ళినట్లు సూపరింటెండెంట్ మాజీ ఎంపిపికి వివరించారు. దీంతో చేసేది లేక మాజీ ఎంపిపి అక్కడినుండి వెనుదిరిగారు. ఈసందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల మండలంలో ప్రభుత్వశాఖల పనితీరు గాడితప్పిందని, మండల ప్రత్యేకాధికారి కనీసం నెలకోమారైనా మండల సందర్శన చేయకపోతే ఇక అధికారులు, ఉద్యోగుల పనితీరును ఎవరు పట్టించుకుంటారన్నారు. పట్టించుకునేవారు లేకపోవడంతో పంచాయతి కార్యదర్శులు, గ్రామపంచాయతిల ప్రత్యేక అధికారులైన స్థానిక ప్రభుత్వశాఖల అధికారులు ఇష్టారీతిగా విధులకు వచ్చిపోతున్నా అడిగేవారు కరువైనట్లు ఆయన అసహనం వ్యక్తం చేశారు. వివిధ సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలకు సంబంధించి గ్రామాలు, తాండాల నుండి ప్రజలు పనులు మానుకొని కార్యాలయాలకు వస్తుండగా అధికారులు అందుబాటులో లేక నిరాశతో వెనుదిరుగుతున్నట్లు మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవచూపి విధుల పట్ల అలసత్వం వహించే ఉద్యోగులు, అధికారులపై కఠిన చర్యలు చేపట్టి మండల ప్రజలకు మేలుచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంపై ఎంపిడిఓ జి. విజయలక్ష్మిని మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా తాను మీటింగ్‌లో ఉన్నానని, తర్వాత కాల్‌చేస్తానని పేర్కొని సాయంత్రం కార్యాలయ పనివేళలు ముగిసేవరకు కూడ ఆమె ఫోన్ చేయకపోవడం గమనార్హం.

# ఇందిరమ్మ ఇంటితో సొంతింటి కల సాకారం



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటిని కట్టించి సొంతింటి కల సాకారం చేస్తుందని షాద్‌నగర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్‌గౌడ్ అన్నారు. కేశంపేట మండలంలోని నిర్దవెల్లిలో సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను భూమిపూజ నిర్వహించి ప్రారంభించారు. అర్హులైన నిరుపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని, లబ్దిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, భాస్కర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విజయ్‌కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ ఖాజాపాష, నాయకులు దిద్దెల ముత్యాలు, వెంకట్‌రెడ్డి, రాజేందర్, ప్రవీణ్, రామకృష్ణ, బాలస్వామి, బోడ రాజేష్, పట్నం జంగయ్య, దిద్దెల మహేష్, బోడ జంగయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనము.. రైతన్నకు నేస్తం

- వరి పంటను పరిశీలించిన పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి
- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వర్ణలత



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) : నాణ్యమైన విత్తనము.. రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం నోముల, లింగంపల్లి గ్రామంలో పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డితో కలిసి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వర్ణలత వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనంతో పంటలు సమృద్ధిగా పండించి తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలనే మహోత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం సంయుక్తంగా ప్రతి మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి విత్తన కిట్టు అందజేయడం జరిగిందన్నారు. ఈ నాణ్యమైన విత్తనాలను రైతులు తమ పొలాల్లో పండించి తద్వారా పండిన విత్తనాల్ని ఇతర రైతులకు చేరవేసేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇది విత్తన లభ్యతను పెంచడమే కాకుండా నాణ్యమైన విత్తనంపై అవగాహన కల్పించుటకు దోహదపడుతుందన్నారు. అలాగే రైతులకు అవసరమైన సూచనలు, సమస్యలకు సత్వరమే పరిష్కారం లభజస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.వెంకటేష్, ఏఈవోలు సాయి సిరి, సాయి వాణి, రైతులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమ కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే,మహేశ్వరం ఇంచార్జీ కెఎల్ఆర్



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియో జకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రైతుల అవసరం మేరకు ఎరువులు,విత్తలనాలు అందిస్తుందని, అధిక సంఖ్యలో ఋణాలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పీఐసీఎస్ పీఐసీ చైర్మన్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు సన్మానించారు. అనంతరం వ్యవసాయ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కృష్ణ నాయక్, మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, యుగేందర్ గౌడ్, రాణప్రతాప్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి,ఎండి అఫ్జల్‌బేగ్,సరికొండ మల్లేష్, పాండు, సయ్యద్ అజీజ్, జగన్,రాకేష్ గౌడ్, మధన్‌పాల్‌రెడ్డి,ఎస్.వెంకటేష్ గౌడ్, శేఖర్, శ్రీనునాయక్,గాదే కుమార్, పీఏసీఎస్ ఇంచార్జీ కార్యదర్శి కాలే మహేష్, సిబ్బంది, నాయకులు రైతులు పాల్గొన్నారు.




# భూమి కోల్పోయిన ప్రతి రైతులు పరిహారం :ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 03): భూములు కోల్పోయిన ప్రతి రైతులు పరిహారం అందించడం జరుగు తుందని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో కందుకూరు మండలం తిమ్మాపూర్ రెవెన్యూ పరిధిలోని 38,162 సర్వేనంబర్లలో562 ఎకరాలు భూ సేకరణకు సంబంధించి రైతులతో సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించారు. రైతులు నష్టపరిహారంపై ఆర్డీవోతో చర్చలు జరపగా ఎకరాకు 82 లక్షలతో పాటు,121 గజాల ఇంటి స్థలం ఇవ్వడానికి నిర్ణయించారు.రైతుల భూమిలో ఉన్న చెట్టు, ఇతర కట్టడాలకు పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఆర్డివో తెలిపారు. కార్యక్రమంలో తాహసీల్దార్ కె.గోపాల్,టీజీఐఐసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రసాద్,ఆర్డీవో డిప్యూటీ తహసీల్దార్ రాజు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం కంప్యూటర్ల బహుకరణ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 03): ఫరూక్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ జెడ్పిహెచ్‌ఎస్ విద్యార్థుల కోసం సోమవారం ఇన్ఫోసిస్ సంస్థ ఉచితంగా కంప్యూటర్లను బహుకరించింది. మండల ఎంఈవో మనోహర్ సమక్షంలో పాఠశాల హెడ్‌మాస్టర్ ర సూల్ ఆద్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ ఫైనాన్స్ మేనేజర్ వంశీకృష్ణ కులకర్ణి 20 డెస్క్‌టాప్ కంప్యూటర్‌లను అందించారు. పాఠశాలలో విద్యార్థులకు తరగతులను నిర్వహించేందుకు గాను రూ. 2 లక్షల విలువ గల డెస్క్‌టాప్ కంప్యూటర్‌లను అందించామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరి అనుసరిస్తూ గ్రామానికి చెందిన యాదగిరి, బాలరాజు కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణకు 10 వేల రూపాయలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్‌పర్సన్ అనురాధ, ఎస్ఎంసి చైర్మెన్ బాలరాజు, ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య కారుల సంక్షేమం దిశగా చేప పిల్లల పంపిణీ

**విికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 03)**: రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఇందు కొరకు 122.22 కోట్ల రూపాయలను కేటాయించి 83.86 కోట్ల చేప పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించుకుని ఆ ప్రకారంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని, ఎలాంటి అభియోగాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. టి మత్స్య యాప్ లో ప్రతి రోజు వివరాలను నవీకరించాలని, ఈ నెల 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 7 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో చేప పిల్లల పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలలో చేపల రిటైల్ మార్కెట్ కు అనువైన స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసే విధంగా మత్స్యకారులను ప్రోత్సహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సు అనంతరము జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అది కారులనుద్దేశించి మాట్లాడుతూ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వహించాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చుడాలన్నారు. ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.. హమాలీ లను ముందస్తుగా ఎక్కువమందిని ఉంచాలన్నారు. రైస్ మిల్లర్లు దగ్గర కూడా హమాలీలను ఎక్కువగా పెంచాలన్నారు. వీడియో కాన్ఫరెన్సు లో రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగయ నాయక్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ ,జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య,డి ఎస్ ఓ సుదర్శన్, వ్యవసాయ అధికారి రాజారత్నం, డిసిఎం ఎస్ మోహనకృష్ణ, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్జాగూడ బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాల్లో ఎక్కడ చూసిన తీవ్ర విషాద ఛాయలు






**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 03):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విషాద కన్నీళ్లు పెట్టించిన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మిర్జాగూడ దగ్గర సోమవారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో ఎక్కడ చూసినా విషాద కన్నీళ్లు నెలకొన్నాయి. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా అత్యధికంగా తాండూరు నియోజకవర్గానికి చెందిన వారే 13 మంది ఉన్నారు. తాండూరు డిపో నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును కంకర లోడ్ తో ఉన్న టిప్పర్ డీ కొట్టడం తో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. తాండూరు నుండి బయలుదేరిన బస్సు నెంబర్ టీజీ34టీఏ6354 ను టిప్పర్ అతి వేగంగా వచ్చి డీ కొట్టడంతో తీవ్ర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ దస్తగిరి బాబు(45)-బ్యాచ్ నెంబర్(6006) తో పాటు టిప్పర్ డ్రైవర్ ఆకాశ్ లు కూడా అక్కడిక్కక్కడే మరణించారు. మిగితా వారు కూడా కంకర లో ఇరుక్కుపోవడం, ఊపిరి ఆడక మృతి వాత పడ్డారు. మృతి చెందిన వారివారి కుటుంబాల్లో కన్నీళ్ల రోదనలతో తల్లడిల్లిపోతున్నారు. ముఖ్యంగా తాండూరు టౌన్ లోని వడ్డెర గల్లీలో నివాసం ఉండే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృత్యువాత పడ్డారు. ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీ నడిపిస్తున్న ఎల్లయ్య గౌడ్ కు నలుగురు కూతుళ్ల తోపాటు ఒక కుమారుడు ఉన్నాడు. తన సతీమణి ఐన అంబిక తోపాటు తన పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ తన పెద్ద కూతురైన అనుష్క కు గత నెల 17 వ తేదీన వివాహం జరిపారు. మరో ముగ్గురు కుతుళ్లైన తనూష(ఎంబిఏ),సాయి ప్రియ(డిగ్రీ ఫైనల్),నందిని(డిగ్రీ ఫస్ట్ ఇయర్) హైదరాబాద్ లో చదువుతున్నారు. మరో చిన్న కుమారుడు 10 వ తరగతి చదువుతున్నాడు. గత నెలలో జరిగిన అక్క పెళ్లి వేడుకల్లో పాల్గొని సోమవారం తెల్లవారుజాము న రైలు ద్వారా హైదరాబాద్ వెళ్ళడానికి సిద్ధం కావడం ఆట్రైన్ మిస్ కావడం తో బస్ స్టేషన్ చేరుకొని ముగ్గురు అక్కాచెల్లెళ్లను తండ్రి ఎల్లయ్య గౌడ్ బస్సు ఎక్కించాడు. కొన్ని గంటల్లోనే బస్సు ప్రమాదంలో మృతి వాత పడ్డ విషయం తెలుసుకొని ప్రమాద స్థలానికి తల్లితండ్రి చేరుకుని కన్నీళ్ల పర్వం పెట్టారు. టౌన్ లోని ఇందిరా నగర్ కు చెందిన సలేహ తోపాటు రెండు నెలల పసిపాప కూడా ఈ ఘటనలో మృతి చెందింది. విశ్వంభర కాలనీ కి చెందిన తబసుమ్ బేగం ఈ ప్రమాదంలో మృతి చెందారు. యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామానికి చెందిన అఖిల రెడ్డి తోపాటు ఆజిపూర్ గ్రామానికి చెందిన బంద్యప్ప,లక్ష్మి లు కూడా మృత్యువాతపడ్డారు,వారి ఇద్దరు కూతుళ్ళు ఐన భవాని,శివలీలలు సంఘటన స్థలానికి చేరుకొని బోరున రోదించారు. యాలాల కు చెందిన గుర్రాల అఖిల కూడా మృతిచెందారు. అలాగే తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామానికి చెందిన స్టోన్ వ్యాపారి చందుపాశ కూతురైన ముస్కాన్ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఈమె కోటి ఉమెన్స్ కాలేజ్ లో డిగ్రీ చదువుతుంది. మృతి చెందిన అందరి కుటుంబాలలో ఎక్కడ చూసినా విషాద ఛాయలే నెలకొన్నాయి. మృతి చెందిన బస్సు డ్రైవర్ దస్తగిరి బాబా కు ఇద్దరు భార్యలు,ఇద్దరు పిల్లలు ఉన్నారు. దాదాపుగా పదేళ్ల నుండి ఆర్టీసీ లో ప్రైవేట్ బస్సు డ్రైవర్ గా పని చేస్తున్నారు. బస్సు కండక్టర్ రాధ ఇచ్చినా ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మీర్జాగూడ లో జరిగిన ప్రమాద స్థలానికి రాష్ట్ర మంత్రులైన పొన్నం ప్రభాకర్ గౌడ్,శ్రీధర్ బాబు,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి,యాదయ్య తోపాటు పోలీసు ఉన్నతాధికారులు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,తదితరులు సందర్శించారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాలను వారివారి కుటుంబాలకు అప్పగించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రజావాణికి 86 ఫిర్యాదులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 03): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్, డిఆర్ఓ మంగ్లీ లాల్, ఆర్‌డిఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ బీజపూర్ హైవే రోడ్ విస్తరణ

# నిర్మాణం ఎందుకు పెండింగ్...

- ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వంలో చలనం లేదు
- ఇది రాజకీయ నాయకుల నిర్లక్ష్యంతో జరిగిన ప్రాణ నష్టం
- 48 గంటల్లో రోడ్డు విస్తరణ యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించాలి
- బాధిత కుటుంబాలకు తక్షణం 1 కోటి నష్టపరిహారం ఇవ్వాలి
- బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్

**తాండూరు,మేజర్ న్యూస్ (నవంబర్ 03):** రోడ్డు విస్తరణను ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేయడంతోనే ఈరోజు చేవెళ్ల ప్రాంతంలో జరిగిన భయానక రోడ్డు ప్రమాదం కారణం అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు & తాండూర్ బీసీ సంఘము కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. చేవెళ్ల ప్రాంతంలో జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరం. ఈ సంఘటనకు కారణం రోడ్డు విస్తరణను ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేయడం, ప్రజల భద్రతను పక్కన పెట్టడం. బాధ్యత వహించాల్సిన గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు, సంబంధిత శాఖలు మరియు ప్రజాప్రతినిధుల వైఫల్యం కారణంగా ఈ విషాదం చోటుచేసుకుంది అని అన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. అయితే ఈ ప్రాంత రహదారి పరిస్థితిని పలు మార్లు ప్రజలు, స్థానిక సంస్థలుసూచించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యం. 48 గంటల్లో రోడ్డు విస్తరణ యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేయాలి. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కనీసం 1 కోటి నష్టపరిహారాన్ని ప్రభుత్వం తక్షణం ప్రకటించి, వెంటనే ల్లించాలి. గాయపడిన వ్యక్తులకు ఒక్కొక్కరికీ కనీసం 25 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించాలి,వారికి కార్పొరేట్ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్య చికిత్స అందించాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

# బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**మృతి చెందిన 12మందికి పది వేల చొప్పున సహాయం చేసిన బుయ్యని**

**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 03):** చేవెళ్ల దగ్గర లోని మీర్జా గూడ దగ్గర సోమవారం నాడు జరిగిన బస్ ప్రమాదంలో మృతి చెందిన తాండూర్ ప్రాంతం కు చెందిన పన్నెండు మందికి అంత్యక్రియల నిమిత్తం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. ఒక్కొక్కరికి పది వేల రూపాయలచొప్పున అందజేశారు. ఆయా ప్రాంతాలకు చెందిన నేతల ద్వారా అందించడానికి ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు. బస్ ప్రమాదం జరగడం తీవ్ర దురదృష్టం అని వారి వారి కుటుంబాలకు అండగా ఉంటా అని, ప్రభుత్వపరంగా అన్నీ రకాల సహాయం అందుతుంది అని పేర్కొన్నారు.

# చేవెళ్లలో రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం అందజేత...

**యాలాల పేరి రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు**



**యాలాల ,మేజర్ న్యూస్(నవంబర్ 03):** చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారులు భవానీ,శివలీల హాజీపూర్ గ్రామస్తులైనటువంటికురుగుంట బంధ్యప్ప,లక్ష్మి భార్య భర్తలు బస్సు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు యాలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి వారి కుటుంబానికి 10వేల రూపాయలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మునుముందు వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించి వారికి ధైర్యాన్ని ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి

కీసర,మేజర్ న్యూస్, (నవంబర్ 3):కార్తీక సోమవారం కీసరగుట్ట వన బోజనాల ను వచ్చిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంకు గురై మరణించిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రమాదం సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన వెంకట రమణ (35) నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి ఆర్ ఎల్ నగర్ లో నివాసం ఉంటున్నాడు. వెంకట రమణ అతని బంధువులు సోమవారం కీసరగుట్టకు కార్తీక వనబోజనాలకై విచ్చేశారు. వంటలకు అవసరమైన కొన్ని సరుకులు కోసమై గుట్ట నుండి కీసర వైపుకు తన ద్వి చక్ర వాహనంపై వెళ్తున్నాడు. కీసర పెద్దమ్మ చెరువు సమీపంకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన అశోక్ లిలాండ్ ఆటో ఢీకొట్టింది. ప్రమాదంలో వెంకట రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకట రమణ రోజువారీ కూలీగా పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈమేరకు కీసర పోలీసులు మృతదేహంను పోస్టు మార్టం నిమిత్తం గాంధీకి తరలించి కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఆంజనేయులు తెలిపారు.

# కాటేసిన కంకర....!

- మీర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్
- నుజ్జు నుజ్జు అయిన ఆర్టీసీ బస్సు, టిప్పర్
- కంకర కింద ఊపిరాడక 18 మంది దుర్మరణం, చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ప్రమాదంలో 23 మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం
- మృతుల్లో 10మంది మహిళలు, 8మంది పురుషులు, ఒక చిన్నారి
- ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో పాటు టిప్పర్ డ్రైవర్, మహిళలు మృతి
- గాయపడ్డవారిలో 11మందిని వికారాబాద్, మిగతావారికి చేవెళ్లలో చికిత్స
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు


ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు, టిప్పర్


మృతదేహాలు


చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం

రంగారెడ్డి/చేవెళ్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) : రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 18 మంది అక్కడిక్కడే దుర్మరణం చెందగా మరో వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉంది. ఆర్టీసీ డ్రైవర్‌తో పాటు టిప్పర్ డ్రైవర్ దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో 23 మంది తీవ్రంగా గాయపడగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డ వారిలో 11 మందిని ఘటన స్థలం నుంచి వికారాబాద్, చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

కంకరతో నిండి ఉన్న టిప్పర్ అతివేగంతో ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం, టిప్పర్ ముందు బాగం నుజ్జునుజ్జయింది. టిప్పర్ ఢీకొట్టిన వెంటనే బస్సు కుడి భాగంపై పడింది. కంకర బరువుకు అద్దాలు పగిలి కంకర మొత్తం బస్సులోని ప్రయాణికులపై పడింది. ప్రయాణికులు కంకరలో కూరుకుపోయారు. దీంతో ప్రయాణికులు ఊపిరాడక మృతి చెందారు. తాండూరు డిపోకు చెందిన టీఎస్ 34 టీఏ 6354 నెంబరు గల ఆర్టీసీ బస్సు ఉదయం 4.30 గంటలకు తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలు దేరింది. ఈ బస్సులో 72 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. బాలానగర్‌కు చెందిన టిప్పర్ (టీజీ 06 టి 3879) పటాన్‌చెరులో కంకర నింపుకుని హైదరాబాద్ నుంచి వికారాబాద్ వైపు కంకర లోడ్‌తో అతివేగంగా.. అజాగ్రత్తగా వెళుతూ చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. టిప్పర్‌లోని కంకర మొత్తం బస్సుపై పడిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులు కంకర రాళ్ల కింద చిక్కుపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. కంకర కింద చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీశారు. ప్రమాదానికి గురైన వారిలో ఎక్కువగా ఉద్యోగులు, విద్యార్థులే ఉన్నారు. ఆదివారం సెలవు కావడంతో తమ స్వస్థలాలకు వెళ్లి తిరిగి సోమవారం ఉదయం హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. బస్సులో నిండిపోయిన కంకర కింద మృతదేహాలు కుప్పలు తెప్పలుగా కనిపించాయి. ఘోర రోడ్డు ప్రమాదంతో ట్రాపిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు చేవెళ్లలోని ఇంద్రారెడ్డి చౌరస్తా వద్ద వాహనాలను దారి మళ్లించారు. వికారాబాద్, తాండూరు, పరిగి వెళ్లే వాహనాలను శంకర్‌పల్లి మీదుగా పంపించేశారు. ప్రమాదం జరిగిన స్థలం నుంచి రెండు వైపులా సుమారు 4 కిలో మీటర్ల మేర రోడ్డుకై వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. జేసీబీల సహాయంతో టిప్పర్, బస్సును రోడ్డు పక్కకు తొలగించి రోడ్డుపై ఉన్న కంకరను తొలగించి ట్రాపిక్‌ను క్లియర్ చేశారు.

## అంతులేని విషాదం.. మిన్నంటిన రోదనలు..

మృతుల బంధువుల రోదనలతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి మిన్నంటాయి. మృతుల


చిన్నారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి

బంధువులు, కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు స్థానికులతో ఆసుపత్రి ప్రాంగణం కిట కిట లాడింది. ఆసుపత్రి ప్రాంగణం రోదనలో మార్మోగింది. 19 మంది దుర్మరణం చెందటం ఉమ్మడి జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపింది. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు కోలోపవడంతో పిల్లలు అనాథలయ్యారు. అత్తా కోడళ్లు మృతి చెందటం, తల్లి 40 రోజుల బేబి మృతి చెందన ఘటన అందని కలిచివేసింది. వికారాబాద్, తాండూరులో విషాద చాయలు అలముకున్నాయి. ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు దుర్మరణం చెందారు. తాండూరుకు చెందిన ఎల్లయ్యగౌడ్‌కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. డిగ్రీ పస్టియర్ చదువుతున్న నందిని, డిగ్రీ థర్డ్ ఇయర్ చదువుతున్న సాయి ప్రియ, ఎంబీఏ చేస్తున్న తనూష ప్రమాదంలో దుర్మరణం చెందారు. వీరందరు హైదరాబాద్‌లో చదువుతున్నారు. ఇటీవల అక్క వివాహ మహోత్సవం ఉంటంతో సొంతూరు తాండూరుకు వెళ్లారు. 20రోజుల క్రితం అక్క పెళ్లిలో సంతోషంతో నిండిన ఇంట్లో ముగ్గురి మృతితో విషాదం నెలకొంది. తిరుగు ప్రయాణంలో సోమవారం ఉదయం టిప్పర్ రూపంలో వచ్చిన మృత్యువు ముగ్గురిని కబళించింది. ఒకే కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు మృతి చెందటంతో తాండూరులో విషాదాన్ని నింపింది. కుటుంబానికి కుడుపుకోత మిగిల్చింది.

## అనాథలైన చిన్నారులు..

చేవెళ్ల మండలం మీర్జాగూడ గేట సమీపంలో జరిగిన బస్సు, టిప్పర్ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలయ్యారు. తాండూరు మండలం హాజీపూర్‌కు చెందిన భార్య లక్ష్మీకి ఆరోగ్యం బాగాలేదని భర్త నగరంలోని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు తాండూరు బస్టేషన్‌లో బస్సు ఎక్కారు. అమ్మను ఆసుపత్రికి తీసుకెళ్లి వస్తానని కుమార్తెలు శివనీల, భవానితో చెప్పి వెళ్లారు. పెద్ద కుమార్తె శివనీల అమ్మకు ఫోన్ చేసి ఎక్కడున్నావు అమ్మా అని అడగగా.. బస్సులో ఉన్నానని వైద్య చేయించుకుని ఇంటికి వస్తానని కూతురుకు తెలిపింది. కొద్దిసేపటికే రోడ్డు ప్రమాదం జరిగిందని తెలియడంతో మామతోత కలిసి కూతుర్లు ఇద్దరు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి చేరుకుని తల్లిదండ్రుల మృత దేహాలను చూసి బోరున ఏడ్చారు. లేవు అమ్మా, నాన్న అంటూ వెక్కి వెక్కి ఏడ్చిన రోదనలు పలువుని కంటతడి పెట్టించాయి. చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన అత్తా కోడళ్లు కల్పన, సుగుణమ్మ దుర్మరణం బంధువులకు, కుటుంబ సభ్యులకు కన్నీటిని మిగిల్చింది.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రులు, ప్రముఖులు..

ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్న ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, అదనపు డీజీపి మహేష్ భగవత్, మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి పరామర్శించారు. పరామర్శించి వారిలో.. ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, సీపీ అవినాష్ మహంతి, వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేఎస్ రత్నం, రోహిత్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ క్రిష్ణయ్య, బీఆర్‌ఎస్ యువత నేత కార్తీక్‌రెడ్డి, స్థానిక నేతలు ఉన్నారు.


మృతి చెందిన 40 రోజుల పాప


మృతి చెందిన బస్సు డ్రైవర్


మృతి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు

## చేవెళ్ల సీఐకి గాయలు..

సహాయక చర్యల్లో భాగంగా మృతదేహాలను వెలికి తీసే ప్రక్రియలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబి టైర్ ఎక్కడంతో ఆయన ఎడమ కాలిక గాయమైంది. సీఐను చేవెళ్ల మండల కేంద్రంలోని లలిత ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఓపక్క చికిత్స చేయించుకుంటేనే ప్రమాద వివరాలను ఎప్పటికప్పుడు ఫోన్‌లో తెలుసుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను రక్షించారు.

ప్రమాదంలో మృతి చెందిన వారి వీరే..

రోడ్డు ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందారు. అందులో బోరబండకు చెందిన కల్పన కల్పన(45), గున్నమ్మ, దన్నారం తండ, శ్రీరాంనగర్ కుందిన థారీఫ్‌బాయి (44), యాలాలకు చెందిన జి.అఖిల (21), భానూరు కు చెందిన నాగమణి (55), వికారాబాద్ జిల్లా, దౌల్తాబాద్ మండలం, నిటూర్ గ్రామానికి చెందిన మంగాల హన్మంతు(44), తాండూరుకు చెందిన శైక్‌అలీ హుస్సేన్, తాండూర్, తమర్శద్ దర్గాకు చెందిన తమస్సుమ్, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం, మంథటి గ్రామానికి చెందిన దస్తగిరి బాబ(బస్సు డ్రైవర్), తాండూరుకు చెందిన తలియాబేగం, వికారాబాద్ జిల్లా, యాలాల మండలం, హజిపూర్ గ్రామానికి చెందిన కుందుగుంట బందెప్ప(42) ఇతని భార్య లక్ష్మీ దుర్మరణం చెందారు. అలాగే తాండూరుకు చెందిన ముస్కాన్ బేగం, సెలెహాతో పాటు ఆమె 40 రోజు బేబీ జహిరా పాతిమా మృతి చెందింది. మహారాష్ట్రకు చెందిన టిప్పర్ డ్రైవర్ ఆకాశ్ కామ్లే, తాండూరుకు చెందిన సాయిప్రియ, బస్వన్న కట్టకు చెందిన నందిని, తనూషతో పాటు మరో మహిళా మృతి చెందారు. మృతి చెందిన ఈ మహిళను గుర్తించాల్సి ఉంది.

గాయపడ్డ వారు వీరే..

మల్కాజిగిరికి చెందిన వెన్నల, వికారాబాద్‌కు చెందిన రవి, తాండూరుకు చెందిన మహమ్మద్ యూనిస్, గొంగుపల్లికి చెందిన అనుసూజ, చేవెళ్ల మండలం హస్తేపూర్‌కు చెందిన సుజాత, అంతారంకు చెందిన కళాకారుడు నర్సింహులు బస్సు కండక్టర్ తాండూరుకు చెందిన రాధా, వికారాబాద్‌కు చెందిన వెకంటయ్య, అబ్దుల్ రజాక్, దన్నారం తండాకు చెందిన బుజ్జిబాయి, దన్నారం తండాకు చెందిన అశోక్ కుమార్‌రెడ్డి, యాలాలకు చెందిన నవీన్ గాయపడ్డారు. అలాగే దారూర్‌కు చెందిన నందిన, శ్రీను, తాండూరులోని కోకట్‌కు చెందిన బస్వరాజ్, తాండూరుకు చెందిన శ్రీసాయి,అస్లాం,అబ్దుల్ వాజిద్,అక్రం, బీరారెడ్డిపల్లికి చెందిన జగదీష్, వికారాబాద్ జిల్లా కెరెల్లికి చెందిన జయసుధ, వికారాబాద్‌కు చెందిన ప్రేరణ గాయపడ్డారు. వీరిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, మహేందర్‌రెడ్డి, ఉస్మానియా, గాంధీ, ఇతర ప్రైవేట్ ఆసుపత్రులకు చికిత్స కోసం తరలించారు.

## 19 మంది చావులకు ఆ నలుగురే కారణం : బాధితుడు ఆర్‌వి రెడ్డి

19 మంది చావులకు మాజీ హోంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిలే కారణమని బాధితుడు ఆర్‌వి రెడ్డి ఆరోపించారు. యాలాలకు చెందిన యువతి అఖిల రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో మృతదేహం కోసం చేవెళ్ల ఆసుపత్రికి వచ్చిన ఆయన ప్రజా ప్రతినిధులపై తీవ్రంగా మండి పడ్డారు. హైవే రోడ్డు విస్తరణ జరిగి ఉంటే.. ఈ ప్రమాదం జరిగేది కాదని, ఇంత మంది ప్రాణాలు పోయేవి కాదని ధ్వజమెత్తారు. సబితారెడ్డి మా ఆడబిడ్డనే కానీ.. ఇన్నేళ్లు పాలించినా కనీసం రోడ్డు వేయించుకోలేకపోయిందని ఆరోపించారు. స్వలాభం కోసం రోడ్డు విస్తరణ చేయకుండా కాలయాపన చేశారంటూ విరుచుకుపడ్డారు. ఇంత మంది ప్రాణాలు పోయి చలించి మాట్లాడుతున్నానని, మీపై నాకు కోపం కాదని ఇప్పటికైనా త్వరగా రోడ్డు విస్తరణ చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఇక నైనా చేవెళ్ల ప్రజలు కళ్లు తెరవండి.. లేదంటే.. మరో ఎన్నో ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుందని ఆయన చెప్పారు. నా కూతురుపై ఎంతో ఆశ పెట్టుకుని లక్షలు పెట్టి చదివిస్తున్నానని, ఔటర్ రింగ్ రోడ్డు రోడ్డు చుట్టు పక్కల ఉన్న అన్ని రోడ్లు విస్తరణ జరిగాయని, చేవెళ్ల రోడ్డు పరిస్థితి ఇలా ఉండటం ఏమని ఆయన ప్రశ్నించారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే డౌన్ డౌన్..!

మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 19 మంది మృతి చెందగా 23 మంది గాయాలైన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సమయంలో ఆయన నిరసన సెగ తగిలింది. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ ప్రయాణికులు పెద్ద పెట్టునా నినాదాలు చేస్తూ.. ఆయనపై దాడికి యత్నించారు. ప్రయాణికుల నిరసన సెగతో ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ పాలకుల నిర్లక్ష్యం వల్లనే రోడ్డు విస్తరణ జరగడం లేదని స్థానికులు మండి పడ్డారు.

కంట తడి పెట్టించిన పసి పాప మరణం..

అన్యం పుణ్యం ఎరగని, లోకాన్ని చూడని అమ్మా అని పిలవని పసిపాపను కంకర రూపంలో బలితీసుకుంది. తాండూరు నుంచి తండ్రితో కలిసి కూతురు తలియాబేగం తన 40 రోజుల పాప జహిరాపాతిమతో హైదరాబాద్ వెళ్లేందుకు తాండూరులో బస్సు ఎక్కారు. బస్సులో అమ్మ ఒడిలో వెచ్చదనంలో ఉంది. మరో 15 నిమిషాల వ్యవధిలో చేవెళ్ల చేరుకునే క్రమంలో టిప్పర్ బస్సుపై వేగంగా దూసుకువచ్చి కంకరతో కాటేసింది. తల్లితో పాటు పసిపాప ప్రాణాలు గాలిలో కలిపిపోయారు. తల్లి తన బిడ్డను ఒడిలో ఉంచుకుని ప్రాణాలు వదిలింది. ఆ సంఘటన స్థానికులను కలిచివేసింది.

బతికి బయట పడ్డా : కళాకారుడు నర్సింహులు

హైదరాబాద్ వెళ్లేందుకు తాండూరు నుంచి ఉదయం 4.30 బస్సు బయలు దేరింది. ఉదయం 6.30 గంటలకు చిట్టంపల్లి గేట్ వద్దకు వచ్చింది. అదే సమయంలో అక్కడున్న చేవెళ్ల మండలం అంతారం గ్రామానికి చెందిన ధూంధాం కళాకారుడు నర్సింహులు బస్సు ఎక్కాడు. బస్సు మొత్తం ప్రయాణికులతో కిక్కిరిపోవడంతో డోర్ వద్ద కండక్టర్ ముందు నిలిచి ఉన్నాడు. మరి కొద్ది సేపట్లో చేవెళ్లకు చేరుకుంటానని సంతోషంగా ఉన్న నర్సింహులు ఒక్కసారిగా షాక్ తిన్నాడు. ఎదురుగా వేగంతో దూసుకు వస్తున్న టిప్పర్ బస్సును ఢీకొట్టింది. ఒక్కసారిగా పెద్ద శబ్ధం తేరుకునే బస్సు అద్దాలు పగిలి టిప్పర్‌లో నుంచి కంకర ప్రయాణికులపై పడింది. ప్రయాణికులు కంకర కప్పేసుకుంది. నేను కాపాడే ప్రయత్నం చేసేందుకు టైం లేదు. నన్ను నేను రక్షించుకున్నాను. నాకు దెబ్బలు తగిలాయి. ముక్కులో నుంచిరక్తం విపరీతంగా కారింది. పోలీసులు వచ్చి సహాయక చర్యలు చేపట్టారు. దేవుడి దయవల్ల బతికి బయట పడ్డాను. ఇలాంటి పరిస్థితి ఎవరిక రావోద్దు. రెప్పపాటులో ప్రమాదం జరిగిపోయింది. ఏమి అర్థం కాలేదు. నా కళ్లముందే ఇలా జరగడం.. ఇంత మంది ప్రాణాలు కోల్పోవడం భాదగా ఉంది.

## కిటికి పగలగొట్టి బస్సులో నుంచి నన్ను లాగారు : అబ్దుల్ మజీన్

తాండూరు మండలం బృందావన్ కాలనీకి చెందిన అబ్దుల్ మజీత్, భార్య తబ్‌సుజ్‌జా పాటు ఇద్దరు కొడుకులు, కూతురుతో కలిసి తాండూరు బస్సులో నగరంలోకి ఆసుపత్రికి వెళుతున్నారు. బస్సు డ్రైవర్ స్పీడ్‌గా వెళడంతో ప్రమాదం జరిగిందని కుమారుడు అబ్దుల్ మజీన్ తెలిపాడు. ప్రమాదంలో తన తల్లి చనిపోగా తండ్రి గాయాలతో చికిత్స పొంతుతున్న విషయం కూడా చిన్నారులకు తెలియదు. అసలేం జరిగిందో అర్థ కాని పరిస్థితుల్లో ముగ్గురు పిల్లలు 108 వాహనలో బిక్కుబిక్కుమంటూ కూర్చున్నారు. చిన్నారులు తల్లిదండ్రుల కోసం వాహనంలో ఎదురు చూస్తూ కూర్చున్నారు. ఈ సమయంలో ఆ చిన్నారుల దగ్గరకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పలకించారు. ఎం జరిగిందని ఆమె అడగగా విషయాన్ని ఏడుస్తూ చెప్పాడు. బస్సులో నుంచి నన్ను కిటికి పగలగొట్టి బయటకు లాగినట్లు ఆమెతో తెలిపాడు.


మృతదేహాలను వాహనంలోకి వేస్తున్న పోలీసులు


బస్సులో మృత దేహాలను వెదకుతున్న ఫైర్ సిబ్బంది


మృతి చెందిన అత్తాకోడళ్లు


రోదిస్తున్న చిన్నారులు


చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో సీపీఆర్‌తో బతికించే ప్రయత్నం చేస్తున్న వైద్యులు


క్షతగాత్రులకు వైద్యం అందిస్తున్న వైద్య సిబ్బంది


క్షతగాత్రులను ఆసుపత్రిలోకి తరలిస్తున్న 108 సిబ్బంది


రోదిస్తున్న మృతుల బంధువులు


పోస్టుమార్టం గదిలో కుప్పలు తెప్పలుగా మృత దేహాలు


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీఐ


రోడ్డుపై మృతదేహాలు

## మృతులకు రూ.20 లక్షలు ఎక్స్‌గేషియా చెల్లించాలి

### జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్

ఇంత పెద్ద రోడ్డు ప్రమాదం నేను ఎప్పుడు చూడలేను. 19 మంది ఒకేసారి చనిపోవడం బాధకరం, మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం దురదృష్టకరం. అనుభవం లేని డ్రైవర్లను నియమించుకోవడం వల్లే తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుతున్నాయి. 50 మంది ప్రయాణించాల్సిన బస్సులో 72 మందిని ఎలా ఎక్కించుకుంటారని ప్రశ్నించారు. టిప్పర్ పరిమితికి మించి కంకర తరలిస్తుండతోనే టిప్పర్‌అదుపు తప్పడం, డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త కారణంగా అమాకులు బలయ్యారని తెలిపారు. ప్రధాని మంత్రి మోదీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఒక్కో మృతుడికి రూ. 2 లక్షలు, క్షత గాత్రులకు 50 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ప్రకటన చేయడం జరిగిందన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్లు పాలించి రోడ్డును విస్తరణ చేపట్టక పోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ము కాసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందిందించి తక్షణమే మృతులకు ఒక్కరికి రూ.20 లక్షలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. రహిమత్‌నగర్ డివిజన్‌కు చెందిన ఇద్దరు దుర్మరణం చెందటం బాధకరమని, వారికి మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్నాను. కాలయాపన చేయకుండా వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బడంగ్‌పేట్ బీఆర్ఎస్ నాయకుడు రామిడి రామ్ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 03): చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజ్ సమీపంలో ఆర్టీసీ బస్సు%-%కంకర టిప్పర్ ఢీకొని జరిగిన భయానక రోడ్డు ప్రమాదంపై బడంగ్‌పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు రామిడి రామ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలంటూ డిమాండ్ చేశారు. అలాగే గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందేలా వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను, బాధిత కుటుంబాల పక్కన ప్రభుత్వం నిలవాలి, అని రామిడి రామ్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కుటుంబానికి ఈ స్థానిక ఎన్నికలైనా కలిసోచ్చేనో..!

▶▶ గత ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో గిరికొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థిగా గోరటి కార్తీక్, ఎంపిటిసిగా ఆయన తల్లి గోరటి వెంకటమ్మలో బరిలో నిల్చి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి ▶▶ ప్రజాసేవకై గతకొన్నేండ్లుగా హైద్రాబాద్ వదిలి స్వగ్రామానికే పరిమితమైన గోరటి కుటుంబం ▶▶ ఈ దఫా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే ప్రజల ఆధరాభిమానాలతో ప్రజాసేవ చేస్తామంటున్న కాంగ్రెస్ కుటుంబం



కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకులు గోరటి కృష్ణయ్య, ఆయన కుమారుడు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన సీనియ్ కాంగ్రెస్ నాయకులు గోరటి కృష్ణయ్య కుటుంబానికి గతకొంత కాలంగా ప్రత్యక్ష ఎన్నికలు కలిసిరాలేదనే చెప్పవచ్చు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, ఆలిండియా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్‌రెడ్డి వంటి కాంగ్రెస్ అధినాయకుల ప్రాపకం కలిగిన గోరటి కుటుంబం నుండిగత స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థిగా గోరటి కృష్ణయ్య కుమారుడు కార్తీక్ బరిలో నిలువగా, ఎంపిటిసి అభ్యర్థిగా కృష్ణయ్య భార్య గోరటి వెంకటమ్మ బరిలో నిల్చి ఇరువురు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమికి గురయ్యారు. కాగా గతంలో హైద్రాబాద్‌లో నివాసం ఉండే ఈ కుటుంబం గ్రామాభివృద్ధిలో భాగస్థులు కావాలన్న తలంపుతో గడిచిన ఐదేండ్ల కాలంగా స్వగ్రామం గిరికొత్తపల్లిలోనే ఉంటూ స్థానికులతో కలిసి గ్రామాభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నట్లు గోరటి కార్తీక్ తెలిపారు. అయితే ఈ దఫా జరుగనున్న గ్రామపంచాయతి, మండల పరిషత్ ఎన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలిస్తే తాను గిరికొత్తపల్లి సర్పంచ్‌గా బరిలో ఉంటున్నట్లు, ప్రజలంతా ఆదరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి, కాంగ్రెస్ పెద్దల సహకారంతో గిరికొత్తపల్లిని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని కార్తీక్ తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్డ్‌లో చేర్చేంత వరకు పోరాటం ఆగదు

▶▶ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు ▶▶ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) : బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్డ్‌లో చేర్చేంత వరకు తమ పోరాటం ఆగదని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నేతలు స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే 9వ షెడ్యూల్డ్‌లో పెట్టాలనే డిమాండ్‌తో జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, విశారదన్ మహరాజ్, బాల్‌రాజు గౌడ్‌ల ఆదేశాల మేరకు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే 9వ షెడ్యూల్డ్‌లో తప్పనిసరిగా చేర్చాల్సిందేనని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ద్వారానే అన్ని రంగాల్లో సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు రాష్ట్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు దూసరి శేఖర్ గౌడ్, ఆవుల మల్లేష్, ఎండీ రెహమాన్, రమేష్ యాదవ్, తులసిగారి రవీందర్, హాథిరామ్, శ్రావణ్, శేఖర్, గ్యార ప్రదీప్, భాస్కర్, నరసింహ, సురేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు మరణంపై ప్రగాఢ సంతాపం

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:3): సోమవారం నాడు ఉదయం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండీ తన్నీరు సత్యనారాయణ రావు మరణంపై ప్రగాఢ సంతాపం తెలిపారు. హైద్రాబాద్ లో నీమాజీ మంత్రి హరీశ్ రావు నివాసానికి ఈ రోజు ఉదయం చౌదరి గూడెం మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కొందూర్గ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెళ్లి సత్యనారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మంత్రి హరీశ్ రావు పరమార్శించారు. సత్యనారాయణ రావు కు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లేడు-. చౌదరి గూడెం మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, మండల మాజీకోహప్షన్ మెంబర్ కోనేరు నర్సింగ్ రావు, కొందుర్గు మాజీ జడ్పీటిసి తనయుడు రామకృష్ణ, తుమ్మ ల పల్లి బంగారు రామచంద్రయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడిసె బాల్ రాజు, కొనింటి సందీప్, నగేశ్, బాల్ రాజు తదతరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలి : బిసిఐఎఫ్ కోఆర్డినేటర్ బొల్లంపల్లి ఆంజనేయులు"



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 03): బీసీ రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని బిసిఐఎఫ్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ బొల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. బాలాపూర్ మండల కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలలో ఏబిసిడి వర్గీకరణతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు.

అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు ఇస్తే చట్టం అడ్డు రాలేదు. అయితే జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం న్యాయం జరగడం లేదు, అని ఆంజనేయులు అన్నారు. బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలంటే తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడం తప్ప మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిసిఐఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి రాంబాబు, అనంతుల శ్రీనివాస్, జయంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు ఆకర్షితులు కావద్దు : సీ.ఐ కె.సీతారాం





కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): విద్యార్థి దశలో చదువుపై దృష్టి సారించాలని, చెడు వ్యసనాలకు ఆకర్షితులు కావద్దని సీ.ఐ కె.సీతారాం సూచించారు. పోలీస్ అ ప ం ం వీ ం ం ల వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని బైరాగిగూడ వద్ద బీసీ గురుకుల బాలుర పాఠశాల,కళాశాల విద్యార్థులకు "మాదక ద్రవ్యాల ముప్పు: నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదక ద్రవ్యాలనుండి ఎలా కాపాడుకోవాలి" అనే అంశంపై వ్యాసరచనలు పోటీలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం ప్రతిభ కనభర్చిన విద్యార్థులు శ్రీనివాస్,మధు, అనిల్,కుమార్,ప్రవీణ్,తేజ, మల్లేష్, మోక్షిత్, చందులకు సీ.ఐ చేతులు మీదుగా బహుమతులు అందించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నప్పటి నుండి లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, క్రమశిక్షణ, పట్టుదలతో చదివి అనుకున్న స్థాయికి చేరాలని చూచించారు. కార్యక్రమంలో సీఐ సీతారాం,ఎస్.ఐ మహేందర్,ప్రిన్సిపల్ దీప, పోలీసు సిబ్బంది వి.రాజు, పాండురంగారెడ్డి,శేఖర్,మురళీ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును కేశంపేట మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. ఇటీవల హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి చెందారు. నాయకులు సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్‌నాయక్, నాయకులు శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం వినతి



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ 42 శాతం అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో కేశంపేట తాసీల్దార్ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్‌లో చేర్చి అమలు చేయాలని, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ 42 శాతం బిల్లు అమలు జరిగేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బి.రమేష్, రమేష్‌గౌడ్, నరేష్, జావీద్, నరేష్‌యాదవ్, యాదగిరియాదవ్, శ్రీరాములు, బోయ జగన్, తిమ్మగళ్ల రవి, శివ, శ్రీకాంత్, కృష్ణ, నర్సింహ్మా, నరేష్, పురుషోత్తం, ప్రవీణ్, కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అందరికి సమాన హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్

● కీసరలో ఘనంగా 195వ జ్ఞాన మాల కార్యక్రమం ● ముఖ్య అతిధిగా పాల్గొన్న కాంగ్రేస్ పార్టీ ఎస్సి సెల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ బక్కని నర్సింగ్ రావ్





**కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 03):** భారతదేశ ప్రజలందరికి రాజ్యాంగం ద్వారా సమాన హక్కులను కల్పించిన మహనీయుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని మెడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కన్వీనర్ బక్కని నర్సింగ్ రావు పేర్కొన్నారు. వారం వారం జ్ఞానమాల కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ బక్కని నర్సింగ్ రావు హాజరయ్యారు. కీసర ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహంను జ్ఞానమాల సమర్పించిన అతిధి కార్యక్రమంను ఉద్దేశించి ప్రసంగించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 195వ జ్ఞానమాలకి రావడం సంతోషంగా ఉందన్నారు. క్రీస్తుపూర్వం క్రీస్తు శకం ఎలాగో భారత రాజ్యాంగం ముందు భారత రాజ్యాంగం తరువాత అని గర్వంగా చెప్పుకునేలా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కొరకు, యావత్ దేశంలో ఉన్న ప్రతి ప్రానికి, ప్రతి పౌరులకి హక్కులను కల్పిస్తూ ప్రత్యేక చట్టాలను పొందుపరచడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ విగ్రహాలు కలిగిన ఏకైక వ్యక్తి డా బి ఆర్ అంబేద్కరుడని గుర్తు చేశారు. శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కీసరంగుట్టపై సంక్షేమ భవనం ఏర్పాటుకు ప్రభుత్వ పెద్దలతో చర్చించి శాశ్వత పరిష్కారానీకై కృషిచేస్తానని హామీ ఇచ్చారు. **భారత పార్లమెంటులో సీజెఐ జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో తీర్పులు నచ్చకపోతే ప్రజాభూమిలో పోరాటాలు చెయ్యొచ్చు అంతే గాని దాడులకు తెగబడటం హెయమైన చర్యగా ఎండగట్టారు.**

ఈ కార్యక్రమంలో కీసరమండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మేడ్చల్ జిల్లా బత్తుల వేణుగోపాల్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, మాజీ ఎంపీటీసీ మచ్చాని జంగయ్య యాదవ్, గాగిల్లాపురం ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ మంచాల రాజలింగం, కీసర మండల కాంగ్రెస్ పార్టీ SC సెల్ అధ్యక్షులు చినింగని నర్సింహా, కీసర మండల అంబేద్కర్ సంగం ఉపాధ్యక్షులు బక్కని కుమార్ – జేకే, కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్, సంయుక్త కార్యదర్శి కట్ట శంకరయ్య, కంచమీది సంతోష్, గంగి సుధాకర్, ఎమ్మార్పీఎస్ కీసర మండల ఇంచార్జ్ బుడిగే జగన్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ వార్డ్ సభ్యులు మంకి రాజు, కీసర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూప ల్లి రవీందర్, కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు శీలం మల్లేష్, కీసర గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చినింగని బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు చర్లపల్లి కృష్ణారెడ్డి, కీసర మండల అంబేద్కర్ సంఘం మాజీ ఉపాధ్యక్షులు గంగి ఆంజనేయులు, క్రికెట్ కోచ్ తాళ్ల కిరణ్ కుమార్, చీర్యాల గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోడ నర్సింగ్ రావ్, గ్రామ పెద్దలు మలగళ్ల పెంటయ్య, చీర్యాల గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడ్డోళ్ళ రాము, చీర్యాల గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బండారి నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి బోడ వెంకటేష్, బక్కని కిరణ్, గ్రామ పెద్దలు కంచెమీది సుదర్శన్, కొమ్ము నర్సింహా, మలగళ్ల శివ కుమార్, కంచెమీది హనుమంతు, కీసర కీసర గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చినింగని బాలరాజ్, కీసర గ్రామ అంబేద్కర్ సంఘమ అధ్యక్షులు ఎర్ర సాయిలు, పండుగ రాజలింగ ముదిరాజ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సుమన్, కట్ట మహేందర్, మొరుగు రాజు, దానోళ్ళ రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం.. తల్లిదండ్రులు మృతి

● దిక్కుతోచని స్థితిలో చిన్నారులు
● చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదంలో యాలాల మండలంలో విషాద ఘటన
● హృదయ విధారాకారమైన ఘటన ముగ్గురు అక్కాచెల్లెళ్ల దుర్మరణం



అఖిల రెడ్డి (23) ఎంబీఏ

**యాలాల,మేజర్ న్యూస్ (నవంబర్ 03) :** చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారులు భవానీ,శివలీలలను అధికారులు గుర్తించారు.ఆసుపత్రి కోసం వెళ్లి.. భార్య,భర్తల మృతితో కన్నీరు పెట్టిస్తున్న చిన్నారుల గాథలుహైదరాబాద్ అనారోగ్యం కారణంగా ఆసుపత్రి కోసం వెళ్లి.. భార్య,భర్తల మృతి హాజీపూర్ గ్రామానికి చెందిన బందెప్ప,లక్ష్మీ భార్య భర్తలు కూడా బస్సు ప్రమాదానికి బలై పోయారు. లక్ష్మీకి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆసుపత్రి కోసం అని ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు బయల్దేరారు. చేవేళ్ల దగ్గర జరిగిన టిప్పర్ లారీ,ఆర్టీసీ బస్సు ప్రమాదంలో భార్య భర్తలు బందెప్ప,లక్ష్మీలు అక్కడికక్కడే మృతి.ఈవిషయం తెలుసుకున్న కుటుంభీకులు, వారి కూతుర్లు భవాని,శివలీలు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున చారు. తల్లిదండ్రుల మృతితో చిన్నారులు ఆనాథలుగా మారారు హాజీపూర్ చెందినవారు. ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది, తల్లిదండ్రులను కోల్పోయిన ఈ చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. ఉన్నత చదువుల కోసం వెళుతూ... అఖిలరెడ్డి (23)మృతి లక్ష్మీ రాయణపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, అలివేలుల కూతురు గురల అఖిలరెడ్డి(23) హైదరాబాద్‌లో ఎంబీఏ చదువుతోంది. సెలవుల్లో భాగంగా సొంత గ్రామనికి వచ్చిన అఖిలరెడ్డి సోమవారం తాండూరు ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ బయల్దేరింది.చేవళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్‌లో ఉన్న కంకర మీదపడి బస్సులోనే మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబీకులు గుండెలవిసేలా విలపించారు.



## మీర్జాగూడ బస్సు ప్రమాదంలో ఒకరి మృతి



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 03):** చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద బస్సు టిప్పర్ డికొన్న సంఘటనలో దౌల్తాబాద్ మండలం నీటూర్ గ్రామానికి చెందిన మల్లగాళ్ళ హన్మంతు కొడుకు అశోక్ హైదరాబాద్ కు హాస్పిటల్‌కు వెళ్తుండగా ప్రమాదంలో హన్మంతు అక్కడికికక్కడే మృతిచెందగా అశోక్ స్వల్ప గాయాలుతో బయట పడ్డాడు.దీంతో మృతుని కుటుంబంలో విషాదం నెలకొంది.

## డ్రైవర్లకు లైసెన్స్,వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి...

**బషీరాబాద్ ఎస్సై నుమాన్ అలీ**





**బషీరాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 03):** డ్రైవర్లకు లైసెన్స్, వాహ నాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ నుమన్ అలీ తెలిపారు. బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం నాడు బషీరాబాద్ ఎస్సై నుమాన్ అలీ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బషీరాబాద్‌లో వాహనాలు తనిఖీ చేశారు. వాహనాల యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. లైసెన్స్,ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు ఆటోలు, జీపులు ఇతర వాహనాలు నడిపే వ్యక్తికి కచ్చితంగా లైసెన్స్ ఉండాలని ఎస్సై సూచించారు. 12 ఆటోలు,1 బైక్. పోలీస్ స్టేషన్‌కు తీసుకోరావడం జరిగింది. ఆటో డ్రైవర్లు, యజమాన్యుల తో మాట్లాడుతూ డ్రైవర్లకు లైసెన్స్. వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు పాటించాల్సిన జాగ్రత్తలు వాహనాలకు లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన కీసర సెరినిటి విద్యార్థిని కావ్యశ్రీ



**కీసర, మేజర్ న్యూస్, (నవంబర్ 03):** 69వ యస్.జి.ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి కబడ్డి పోటీల్లో కీసర సెరినిటి విధ్యార్థిని వరుసగా మూడవ సారి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు కబడ్డీ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంపాపేట్ లో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించారు. ఈ పోటీలో ఉమ్మడి రంగా రెడ్డి అయినా వికారాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల నుండి క్రీడాకారులు పెద్ద ఎత్తున్న హాజరయ్యారు.. అండర్ 17 బాలికల విభాగంలో కీసర సెరినిటె విద్యార్థిని ఎ. కావ్యశ్రీ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. కాగా విద్యార్థిని ఎ.కావ్యశ్రీని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జె. వెంకటేష్, సెరినీటి చైర్మన్ పాఠశాల కరస్పాండెంటి వరప్రసాదరావు, అడ్మినిస్ట్రేషన్ పాదర్ కుమార్, ప్రిన్సిపాల్ మధుసూదన్, మరియ ఉపాధ్యాయ బృందం సెరినిటి కబడ్డి బాలికలను అభినందించారు.



# నా హృదయాన్ని కలిచివేసిన రోడ్డు ప్రమాదం

## డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 3): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జగూడ స్టేజీ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డీసీంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతి చెందగా 35 మంది గాయపడినట్లు, ఈ విషాద రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నామన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని వారి కుటుంబాలకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని అన్నారు. మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# మేడ్చల్ జిల్లాలో చేపపిల్లల జారవిడుత ప్రారంభం..

## చేపపిల్లల పంపిణీ పారదర్శకంగా జరగాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (నవంబర్, 3): రాష్ట్రవ్యాప్తంగా చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి చెరువులో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని మత్స్య%-%పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని 32 జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,.. చేపపిల్లల పంపిణీ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. చేపపిల్లల పంపిణీ వివరాలను టి-మత్స్య యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రతి చెరువులో చేపపిల్లల సంఖ్య, పంపిణీ తేదీ, సరఫరాదారు వంటి వివరాలు తెలిపే సైన్‌బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ కాలంలో చేపపిల్లల పంపిణీలో అక్రమాలు జరిగాయని గుర్తుచేసిన మంత్రి, ఈసారి ప్రతి అడుగు పారదర్శకంగా ఉండాలని సూచించారు. నవంబర్ చివరికల్లా చేపపిల్లల పంపిణీ పూర్తి చేయాలి అని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి వారం పురోగతి నివేదికను రాష్ట్ర స్థాయికి పంపాలని సూచించారు. చేపల పెంపకంతో పాటు ఉత్పత్తి, మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించాలని మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లు ఏర్పాటు చేయాలని, ఇందుకోసం ప్రభుత్వ స్థలాలను వినియోగించాలని ఆయన సూచించారు. ప్రజల్లో చేపల ఆహార ప్రయోజనాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, మధ్యాహ్న భోజన పథకంలో చేపల వంటకం ప్రవేశపెట్టడంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఈ సంవత్సరం చేపపిల్లల పంపిణీ కోసం రూ123 కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు.

**మేడ్చల్ జిల్లా సిద్ధంగా ఉంది...**

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి సుకీర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. "మేడ్చల్ జిల్లాలో ఇప్పటికే చెరువుల్లో చేపపిల్లల జారవిడుత కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాము" అని తెలిపారు.జిల్లా మత్స్యశాఖ అధికారి సుకీర్తి మాట్లాడుతూ, మేడ్చల్ జిల్లాలో చేపపిల్లల పంపిణీ వేగంగా కొనసాగుతోందని, ప్రతి చెరువుకు సమయపాలనతో చేపపిల్లల సరఫరా జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్, ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పండించిన ప్రతి గింజను కొంటాం

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 03): రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పిఏసిఎస్ ద్వారా వరి, మొక్కజొన్న మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతుల ఇబ్బందుల నివారణకు చర్యలు తీసుకుంటుందన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నాణ్యత కొంత అటుఇటుగా ఉన్నా ప్రతి గింజను కొంటామన్నారు. నియోకవర్గంలో ప్రస్తుతం 37 మెట్రిక్ టన్నుల వరి దాన్యం,14 వేల మెట్రిక్ టన్నుల మెక్కజొన్న దాన్యాన్ని సాగుచేస్తున్నారని వ్యవసాయధికారి నిశాంత్ తెలిపారు. రైతులు ఎవ్వరూ ప్రైవేటు వ్యక్తులకు దాన్యాన్ని అమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సులోచనా కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ బక్కన్న యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ డైరక్టర్లు కరుణాకర్, భరత్ లాహుటి, తిరుపతి రెడ్డి, క్యాసెట్ శ్రీను, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 03): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్, డిఆర్ఓ మంగ్లీ లాల్, ఆర్‌డిఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన చెత్త.. రోగాలకు స్వాగతం



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 03) : ఇష్టం వచ్చిన దగ్గర చెత్తను వేస్తూ రోగాలకు స్వాగతం పలుకుతున్నట్లు ఉంది మండల కేంద్రం నుండి ఆరుట్లకు వెళ్లే ప్రధాన రహదారి. మండల కేంద్రంలోని కేజీబీవీ ముందు రోడ్డు పక్కన వేసి చెత్తను తొలగించి గ్రామ శివారులో నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డులో వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పక్కనే మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఉండడంతో నిత్యం వందల మంది వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. రోడ్డు పక్కన చెత్తను వేయడంతో దుర్వాసన వస్తోందని ప్రజలు అంటున్నారు. రోడ్డు పక్కన చెత్తను వేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు.. అలాంటి గ్రామాల్లో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు సక్రమంగా అమలు చేయడంలో ప్రత్యేక అధికారులు విఫలమవుతున్నారు. నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం చేయించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ప్లాస్లిక్, వ్యర్థ పదార్థాలతో పాటు దుర్వాసన రావడంతో పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుంది. రహదారి గుండా పోయే ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. ఈ విషయమై మంచాల గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.. తమ గ్రామంలో సేకరించిన చెత్తను సంబంధిత సెగ్రిగేషన్ షెడ్డుకు (డంపింగ్ యార్డు)కు తరలిస్తున్నామన్నారు. కేజీబీవీ హస్టల్ ముందు వేసిన చెత్తను తొలగించి, ఎవరు వేసారో తెలుసుకొని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిద్దాం...

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 3): తెలంగాణ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందాం అని ముస్లిం మైనారిటిలు మూకుమ్మడిగా సోమవారం సంపూర్ణ మద్దతు తెలిపారు. షేక్‌పేట డివిజన్ ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌కి ఓటు వేసి గెలపిస్తామని స్థానికులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిశాన్, రమేష్, సంపత్, బిలాల్, మణికొండ మున్సిపల్ యూత్ ప్రసిడెంట్‌సంగం శ్రీకాంత్, భానుచందర్, తిరుపతి మల్లికార్జున్, రవికుమార్, అశోక్ ఫైర్, మణికొండ జనరల్ సెక్రటరి గుట్టమీది నరేందర్, షేక్ ఆరిఫ్, యాలల కిరణ్, షకీలా రెడ్డి, వాణి రమేష్, బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, షేక్ ఆరిఫ్ ఖాన్, వెంకటేశ్, రాములు, మూర్తి, ఆలస్యం నవీన్‌కుమార్, శ్రీధర్, సీతారాం దూళిపాళతోపాటు స్థానికులు, కార్యకర్తలు త దితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించండి : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (నవంబర్,3):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, పరిష్కార చర్యలకు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల 105 దరఖాస్తులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ కలిసి స్వీకరించారు. కార్యక్రమంలో ప్రజలు తమ భూసంబంధిత, సామాజిక భద్రత, పింఛన్, ఆదాయ ధ్రువపత్రాలు, మరియు ఇతర పరిపాలనా అంశాలపై అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,... "ప్రజలు ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించి, ఆలస్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి," అని పేర్కొన్నారు. అదేవిధంగా తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు చేయాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రతి శాఖ చురుకుదనం ప్రదర్శించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్, పరిశ్రమల వల్ల పర్యావరణ కాలుష్యం

# ప్రజలకు, వణ్యప్రాణాలకు ముప్పు

### గ్రీన్ అండ్ బ్లూ సోసైటి అధ్యక్షుడు తుంపల్లి వెంకటరెడ్డి



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (నవంబర్ 03)**: మైనింగ్, పరిశ్రమల వల్ల పర్యావరణ కాలుష్యం ప్రజలకు, వణ్యప్రాణాలకు ముప్పు వాటిల్లుతందని గ్రీన్ అండ్ బ్లూ సోసైటి అధ్యక్షుడు తుంపల్లి వెంకటరెడ్డి ఆరోపించారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, పర్యావరణ పై పలు అంశాలు తెలియచేశారు. ఈ సందర్భంగా తుంపల్లి వెంకటరెడ్డి మట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్ మండలంలో మైనింగ్, బెంటోనెట్, గ్రావెల్స్ పరిశ్రమల వల్ల గాలీ, నీరు ధ్వని, కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడి ప్రజలు అనారోగ్యం పాలై మృతి చెందుతున్నారని ఆయన పెర్కోన్నారు.ముఖ్యంగా ఏ పరిశ్రమలు అయిన ప్రభుత్వ పాఠశాలలకు సుమారు రెండు కిలో మీటర్ల దూరంలో ఉండాలనే నిబందన ఉంటుందన్నారు.పెద్దేముల్ మండలంలోని మారేపల్లి, ఆత్కూర్, నర్సపూర్ గ్రామాలల్లో మైనింగ్, పరిశ్రమలు రెండు కిలో మీటర్ల దగ్గరలో ఉన్నాయని గుర్తు చేశారు.ముఖ్యంగా మండలంలోని మారేపల్లి కస్తూరిభాగాంధీ బాలికల గురుకుల పాఠశాల కొనసాగుతుందని, దాని చుట్టు బెంటోనేట్ మైనింగ్, కాటన్ మిల్లులు, సుద్ద పరిశ్రమల ద్వార గాలి, నీటి ధ్వని కాలుష్యం ఏర్పడుతుందని పిర్యాదు కాంప్లైంట్ నెంబర్ 17605 ద్వార పోలుష్యన్ కంట్రోల్ బోర్డు ఆఫ్ తెలంగాణకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందని వెంకటరెడ్డి తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్సీసీబీ)మార్గ దర్శకాల ప్రకారం పరిశ్రమలు పాఠశాల మరియు నివాస ప్రాంతాల నుండి నిర్ణీత కనీస దూరం ఉండాలని, కానీ పెద్దేముల్ మండల మారేపల్లి ప్రాంతాలల్లో పాఠశాలకు దగ్గరలో సుద్ద పరిశ్రమలు ఉన్నాయని వాటి వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని, సరిహద్దులోని కంకర క్రషర్ క్వారీ, ఎర్ర మట్టి లాటరేట్ క్వారీటు, సుద్ద క్వారీలు ప్రభుత్వ నిబ్బందనలకు విరుద్దంగా కొనసాగుతున్నాయన్నాయని, సుద్ద పరిశ్రమల వల్ల వెలువడే దూళీ గాలిలో కలసి విద్యార్థులు, ఉపాద్యాయలకు, వణ్యప్రాణాలకు ఆరోగ్యానికి హని కరంగా మారుతుందన్నారు.అడ్కిచెర్ల-నాగులపల్లి గ్రామాల పరిసర ప్రాంతాలల్లో అధిక పేల్లులు బ్లాస్టింగ్‌తో గ్రావెల్స్, ఎర్ర మట్టి తో పాటు ఇతర తవ్వకాలు చట్టు పక్కల ఉన్న అటవి ప్రాతంలో నివసిస్తున్న వణ్య ప్రాణాలకు ,ఆయా గ్రామాల ప్రజలకు హని కలుగుతుందని పిర్యాదులో పోలూష్యన్ కంట్రోల్ బోర్డుకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలియచేశారు. ముఖ్యంగా ఉబ్బాసం, శ్వాశకోషల సమస్య ఉన్న వారికి ఇది ఎక్కువ ప్రభావం చూపుతుందన్నారు.గతంలో పెద్దేముల్ మండలంలోని పలు సుద్ద పరిశ్రమల కాలుష్యంతో విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్న విషయాలు ఉన్నతాధికారులకు పిర్యాదులు కూడ ఉన్నాయన్నారు.ఇప్పటికైన ఉన్నతాధికారులు ప్రజలకు ఇబ్బందులు కలిగించే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఈ నెల 15న లోక్ ఆదాలత్

- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి

**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 03)** ఈ నెల 15న నిర్వహించే లోక్ ఆదాలత్ క్యాక్రమాన్ని కక్షదారులు, వివిధ తగాదాల కేసుల దారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కోర్టులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టు పరిధిలలో ప్రత్యేకంగా ఈ నెల 15న లోక్ ఆదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆస్తి తగాదాలు, విడాకులు వద్దు అనుకునే వారు, కక్షదారులు లోక్ ఆదాలత్‌లో రాజీ పడి ఇద్దరు గెలిచే అవకాశం ఉంటుందన్నారు.




# హై టెన్షన్ వైర్లను తాకి వ్యక్తి మృతి

## మద్యం మత్తులో దారుణం

- ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో విషాదం



**మేడ్చల్,మేజర్ న్యూస్, (నవంబర్, 3):** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని కాసంబై తాండా వార్డు కార్యాలయం పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి ఆవేశంతో హై టెన్షన్ టవర్ పైకి ఎక్కి 220 కెవి విద్యుత్ వైర్లను తాకడంతో అక్కడికక్క డే మృతి చెందాడు. స్థానికు లు తెలిపిన సమాచారం ప్రకారం, స్థానిక ప్రైవేటు క్రషర్‌లో కార్మికుడిగా పనిచేస్తున్న ఆ వ్యక్తి ఇంట్లో జరిగిన వాగ్వాదంతో తాగిన మైకంలో టవర్‌పైకి ఎక్కాడని చెబుతున్నారు. స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ అతను ఎవరి మాట వినకుండా విద్యుత్ వైర్లను తాకడంతో శరీర భాగాలు పూర్తిగా కాలిపోయి కింద పడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వినూత్న విద్యా విధానంలో మెరిసిన నారాయణ

- సీబీఎస్ఈ ఈ కిడ్స్ విజయోత్సాహం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 3):** కొంపల్లి నారాయణ సీబీఎస్ఈ పాఠశాలలో వినూత్న విద్యా విధానానికి శ్రీకారం చుట్టారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా రంగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్న వేళ, విద్యార్థులు కూడా నూతన ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. సాంప్రదాయబద్ధమైన వినడం, మాట్లాడడం, తిరిగి చెప్పడం, రాయడం వంటి పద్ధతులకన్నా ఆచరణాత్మక విద్యకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తించిన నారాయణ విద్యా సంస్థ, విద్యార్థులు నేర్చుకున్న విజ్ఞానాన్ని తమ తల్లిదండ్రులతో పంచుకునే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది.కొంపల్లి క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు గురువుల సహకారంతో అభ్యసించిన పాఠ్యాంశాలను తమ తల్లిదండ్రులకు ఆచరణాత్మకంగా వివరించారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని చూసి తల్లిదండ్రులు ఆనందభాష్పా లతో ఉప్పొంగిపోయారు.ఈ సందర్భంగా పాఠశాల డీజీఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యం. నేర్చుకున్నదాన్ని ఇతరులకు వివరించగలిగితేనే నిజమైన విద్య అవుతుంది" అని పేర్కొన్నారు. ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రధానోపాధ్యా యురాలు ఎం. భార్గవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు చెక్కుల పంపిణీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 03):** వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజక వర్గం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణలో బాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చెక్కులను పంపిణీ చేశారు. సోమవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణ లో బాగంగా దేవాలయ అభివృది కి సంబంధించి ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారంగా 14 మందికి చెక్కులను జిల్లా కలెక్టర్ పంపిణి చేశారు .ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసీల్దార్ రాంబాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి సమస్యను త్వరగా పరిష్కరించాలి



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 3)ః డ్రైనేజి సమస్యను త్వరగా పరిష్కరించాలని నరేందర్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని హనుమాన్ నగర్ నుండి పంచవటి కాలనీ వరకు వెళ్లే మెయిన్‌రోడ్డు డ్రైనేజి లైన్ జామ్ అవ్వడంతో కాలనీవాసులు మాజీ చైర్మన్ నరేందర్ దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే అధికారులను పిలిపించి సోమవారం సమస్య ఉన్న స్థలాన్ని పరిశీలించారు. సమస్యను పరిష్కరించి స్థానికులకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మాజీ కో అప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్ కుమార్ త దితరులు పాల్గొన్నారు.

# జల వనరులపై పూర్తి హక్కులు మత్స్యకారులకే ఉండాలి

**-"మత్స్యకారులకు ప్రభుత్వం రూ.5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి" -"టీ ఎం కే ఎం కే ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ్మా డిమాండ్"**

**-"చెరువులు, కుంటలను భూకబ్జాదారుల నుంచి రక్షించాలని.. ప్రతీ సొసైటీ అకౌంట్‌లో రూ.10 లక్షల నగదు జమ చేయాలని విజ్ఞప్తి"**



వెంకటాపూర్, బాలాపూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 03): తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం టీ ఎం కే ఎం కే ఎస్ బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో, వెంకటాపూర్ లో భూరాన్ ఖాన్ చెరువు వద్ద మత్స్యకారుల మండల సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ..మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి అన్నారు. అలాగే ప్రతీ మత్స్య సొసైటీ బ్యాంకు ఖాతాలో రూ.10 లక్షల నగదు జమ చేయాలి వారు డిమాండ్ చేశారు.సంఘం ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మత్స్యకారుల హక్కుల కోసం సంస్థ అనేక రాజీలేని పోరాటాలు చేసి విజయాలు సాధించిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చేప పిల్లల ఉచిత పంపిణీ, చెరువుల రక్షణ, మత్స్య మహిళలకు సొసైటీల రుణాలు మోటార్‌సైకిళ్లు, నాలుగు చక్రాల వాహనాల ఇవ్వాలని, మత్స్య సంపదకు గిట్టుబాటు ధర, మార్కెట్ వసతి పోరాడి సాధించే దాంట్లో విజయం సంఘం కీలకమైన పాత్ర పలు ప్రయోజనాలను సాధించడంలో సంస్థ పోషించిందని గుర్తు చేశారు.తెలంగాణలో 8 లక్షలకుపైగా కుటుంబాలు, దేశవ్యాప్తంగా 3 కోట్లకుపైగా కుటుంబాలు మత్స్య వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని సభాముఖంగా తెలిపారు. కానీ ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో, వృత్తి రక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పట్టణీకరణ, పారిశ్రామీకరణ పేరుతో చెరువులు, కుంటలు భూకబ్జాలకు, కాలుష్యానికి గురవుతున్నాయని, ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.బాలాపూర్ మండలంలో హోల్ సేల్ రిటైల్ చేపల మార్కెట్ నిర్మాణం కోసం 2 ఎకరాల స్థలం కేటాయించి రూ.50 లక్షలు మంజూరు చేయాలని సంఘం అధ్యక్షులతోపాటు పలువురు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుర్మల్ గూడ సొసైటీ అధ్యక్షులు బొద్రమోని అంజయ్య, పి. అశోక్, కర్రే శంకరయ్య, పి. రాములు, పి. కుమార్, పి. రమేష్, పి. వెంకటేష్, జి. శ్రీనాథ్, కె. శంకర్, కె. శ్రీశైలం, డి. శ్రీకాంత్, పి. కిషన్ తదితరులు పాల్గొన్నారు.తదనంతరం బాలాపూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు దండు గణేష్, గౌరవ సలహాదారులు బొద్రమోని అంజయ్య,అధ్యక్షుడు కుక్కల నరేందర్,ఉపాధ్యక్షులు శివ శంకర్, బొద్రమోని గణేష్,ప్రధాన కార్యదర్శి పి. నగేష్,సహాయ కార్యదర్శులు జి. శ్రీనాథ్,కోశాధికారి దండు సంతోష్,కమిటీ సభ్యులు పొన్నం జంగయ్య, ఎడ్ల శ్రీశైలం, కాయల సురేష్, పి. జంగయ్య, కుమార్ ఆంజనేయులు, దయానంద్, కె. శ్రీశైలం, జి. రంగయ్య, జి. నర్సింహా, పూల సురేష్. తదితరులు ఉన్నారు.

# రిజర్వేషన్ సాధనే లక్ష్యం...

**- బీసీ సాధన సంఘం ఆధ్వర్యంలో తహాసిల్దార్ కు వినతి...**

**- బీసీ సంఘాలకు మద్దతు పలికిన ఎస్సీ, ఎస్టి సంఘాల నాయకులు**

యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 3): బీసీల 42 శాతం రిజర్వేషన్ పై అన్ని పార్టీలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా చేస్తున్న తమకు మద్దతు అందించాలని సీనియర్ అడ్వకేట్ ముక్తాల యాదయ్య గౌడ్, ఆకుల బిక్షపతి కోరారు. సోమవారం బీసీ సాధన సంఘం ఆధ్వర్యంలో యాచారం తహశీల్దార్ కార్యాలయ ముట్టడిలో భాగంగా కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి, ఆర్ఐ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల సాధన సమితి నాయకులు మాట్లాడుతూ... తమకు మద్దత్తుగా నిలిచిన ఎస్సీ, ఎస్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్స్ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయాల్సి వస్తుందని గుర్తు చేస్తూ, ఉద్యమించాలన్నారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ 42 శాతం కోసం వారు చేయాల్సిన విధి, విధానాలు



సక్రమంగా నిర్వర్తించాలని, పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం నేడు కలెక్టర్ కు వినతి పత్రం అందించే కార్యక్రమంలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దార చెన్నయ్య, ఎ గణేష్,బుగ్గరాములు,బిక్షపతి, ఓ పాండారి,గోరటి వెంకటేషం, నక్క మహేందర్, పంది జయరాజ్, ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్,తెలగమల్ల ప్రవీణ్, సైతాన్ బాలరాజ్, జెఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జల్ పల్లి మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 03):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని జల్ పల్లి మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్ ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాగంటి సునీతకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలందరూ సుఖంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరల కాంగ్రెస్ కు ఓటేస్తే ప్రజలు రోడ్డున పడడం ఖాయమన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని గ్రహించి, ప్రజలు మరల బిఆర్ఎస్ కే ఓటు వేసి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించి, కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతల జోరు



బాలాపూర్, మైజర్ న్యూస్ ( నవంబర్ 03):మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ప్రచారం.ప్రజలను కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నాయకుల పిలుపు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య,19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ లక్ష్మిశెట్టి మనోహర్ లు సినీ నటుడు సుమన్ కలిసిన మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తొట్ల భాను ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రజలను కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కట్టుబడి పనిచేస్తోంది. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తే ప్రజల సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతమవుతాయి అని తెలిపారు.

## బాలాపూర్‌లో అక్రమ వెంచర్లు ఆపాలని కమిషనర్‌కు విజ్ఞప్తి

**-"నాలుగు నెలలుగా ఫిర్యాదులు ఇచ్చినా చర్యలు తీసుకోలేదని ఆరోపణ.."**

**-ఫోర్జరీ సంతకాలతో అక్రమ వెంచర్‌లు కొనసాగుతున్నాయంటూ ఆందోళన..**

**ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రతినిధి బోర్ర రవి**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 03): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో అక్రమ వెంచర్లు కొనసాగుతున్నాయని, వాటిని ఆపాలని డిమాండ్ చేస్తూ ఒక సామాజిక కార్యకర్త మున్సిపల్ కమిషనర్ సరస్వతి కి నాలుగు నెలల క్రితమే వినతిపత్రం సమర్పించినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు బోర్ర రవి తెలిపారు.ఆయన వివరించిన ప్రకారం.. సర్వే నంబర్లు 272, 273, 275, 276, 277, 278, 281 లలో చట్టవిరుద్ధంగా వెంచర్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పేరుతో నకిలీ సంతకాలతో ఫోర్జరీ పత్రాలు ఉపయోగించి వెంచర్‌లు చేస్తున్నారని ఆరోపించారు.ఇక నాలుగు నెలలు గడిచినా కమిషనర్ కార్యాలయం నుండి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు.కమిషనర్ కి పలు మార్లు వివరించినప్పటికీ, అక్రమాలకు అండగా నిలుస్తూ వెంచర్దారులను ప్రోత్సహిస్తున్నట్టుగా కనిపిస్తోంది అని ఆయన విమర్శించారు.

ఇటీవల వెంచర్ దారులు మునుపు కూడ ఇక్కడ వెంచర్ చేశామని, దానికి గాను గ్రామపంచాయతీకి 10 శాతం మాడికేషన్ ఇచ్చామని చెబుతున్నారని, ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని ఆయన అన్నారు.అక్రమంగా కొనసాగుతున్న ఈ వెంచర్లపై తక్షణం విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకనైనా మున్సిపల్ కమిషనర్ ప్రజల ఫిర్యాదులకు స్పందించి న్యాయం చేయాలని ఆయన వినతి పత్రంతో విజ్ఞప్తి చేశారు.

## యోగ సనా చాంపియన్షిప్‌లో లార్డ్స్ విద్యార్థుల ప్రతిభ



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 03):బదంగ్‌పేట్ మున్సిపల్ పరిధిలోని 39వ వేగవంత్ ప్రాధమిక పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ప్రధాన అతిథులుగా రాష్ట్ర ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ రామేశ్వరి, మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ మోడళ్లను పరిశీలించిన అధికారులు, పిల్లలలో ఉన్న శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనల యోగ సనా ఛాంపియన్షిప్ లలో ప్రతిభ కనబరిచిన లార్డ్స్ విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థుల ప్రదర్శనలో పర్యావరణ సంరక్షణ, విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ తగ్గింపు, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలను ప్రధానంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా లార్డ్స్ స్కూల్ చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచి, ప్రయోగాత్మక విద్యను అభివృద్ధి చేయడం మా పాఠశాల లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో రామిడి సంతోష్, రమేష్,టీచర్లు డైసీ, రాజేశ్వరి, షైలా బేగమ్, అలాగే పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వీదివీదికి మద్యం - ఇంటింటికీ సరఫరా!

● కాంగ్రెస్ పాలనతోనే సాధ్యం
● బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ వైఎస్ఆర్, మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మండిపాటు



**కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 3):** మేడ్చల్ నియోజకవర్గంలోని నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో వైన్స్ దుకాణం కోసం జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతీ యువకులు, కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్నాకు మద్దతుగా బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు, సత్యనారాయణ కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, నాయకులు అన్నం రాజు శ్రీనివాస్, నాగరాజు, రెడ్యా నాయక్, కరుణాకర్ రెడ్డి, పుండరీకం, నరేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,.. "ఉన్నత విద్యావంతులు, ఉద్యోగస్తులు నివసించే నాగారం మున్సిపాలిటీకి మకుటంలా ఉన్న సత్యనారాయణ కాలనీలో మద్యం షాప్ ఏర్పాటు చేయడం హేయనీయ చర్య. చిన్నపిల్లల ఆసుపత్రి, విద్యాసంస్థలు ఉన్న ప్రదేశంలో ఇలాంటి షాపులు అనుమతించడం ప్రజల భద్రతకు ప్రమాదం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్యం ద్వారానే రాష్ట్రాన్ని నడుపుతోంది. ఇప్పుడు వీధివీధికి, ఇంటింటికీ సరఫరా చేసే స్థాయికి చేరుకుంది," అని విమర్శించారు.

"ఈ అనుమతి వెనక్కి తీసుకునే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుంది. ఎక్సైజ్ అధికారులు మామూలు ప్రలోభాలకు లొంగి ఇలాంటి అనుమతులు ఇవ్వడం సరికాదు," అని ఆయన హెచ్చరించారు.

ఈ విషయం పై నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ,.. "సత్యనారాయణ కాలనీ నాగారం మున్సిపాలిటీలో అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతం. ఇక్కడ మద్యం షాప్ ఏర్పాటు చేయడం ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే నిర్ణయం. పాఠశాలలు, ఆసుపత్రులు, దేవాలయాలు ఉన్న ప్రదేశంలో ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోకపోవడం అసహ్యం. ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, లేనిపక్షంలో బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుంది," అని ఆయన అన్నారు.

ఈ విషయం పై స్థానిక మహిళలు మాట్లాడుతూ,.. "మా కాలనీలో సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఒకవేళ ఈ అక్రమ నిర్మాణం కొనసాగితే రేపటి నుంచి ఇక్కడే టెంట్ వేసుకొని నిరసన కొనసాగిస్తాం. మద్యం దుకాణం వద్దంటూ అందరం కలసి ఉద్యమిస్తాం," అని స్పష్టం చేశారు.

అదేవిషయం పై,అంతకుముందు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీవాసులు, బీజేపీ నాయకులతో కలిసి అక్రమ వైన్స్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.




# చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై గోర్ బంజారా హక్కుల సాధన సమితి ఆగ్రహం

● ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడుతోంది
● వినోద్ జాదవ్ డిమాండ్



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 03):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది మృతి చెందిన ఘటనపై గోర్ బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు వినోద్ జాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని దేవునిని ప్రార్థించారు. వినోద్ జాదవ్ మాట్లాడుతూ.... "అప్ప జంక్షన్ నుండి వికారాబాద్ వరకు రోడ్డు పనులు సంవత్సరాలుగా నిలిచిపోయాయి. ప్రజలు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు. గతంలో టీఆర్ఎస్ పాలనలోనూ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ ఈ రోడ్డు సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు," అని విమర్శించారు.అదేవిధంగా, ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అక్క చెల్లెలు దుర్మరణం పాలవడం, తల్లిదండ్రులు కూడా మృతి చెందడంతో చిన్నపిల్లలు అనాథలుగా మారడం ఎంతో దారుణమని ఆయన పేర్కొన్నారు. "ఇదే సంఘటన రాజకీయ నాయకుల కుటుంబంలో జరిగి ఉంటే వెంటనే రోడ్డు పనులు ప్రారంభించేవారు. కానీ సామాన్య ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వడం లేదు," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మన్నెగూడ నుండి హైదరాబాద్ వరకు రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, వాహనాలు ట్రాఫిక్ మాదిరిగా నెమ్మదిగా కదులుతున్నాయని ఆయన తెలిపారు."అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలని, అమాయకులతో ఆడుకోవద్దని" వినోద్ జాదవ్ డిమాండ్ చేశారు.

# బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలి

● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):** మీర్జాపూర్ బస్సు ప్రమాదంలో గాయపడిన బాధితులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్, రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరేంద్ర కుమార్ తెలిపారు. వారు సోమవారం వికారాబాద్‌కు చేరుకొని బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. జిల్లా ఆస్పత్రిలో 10 మంది ప్రమాద బాధితులు చికిత్స పొందుతున్నారని ఒకరిని గాంధీ జనరల్ ఆసుపత్రి హైదరాబాదుకు రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. వారితో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పవిత్ర, డాక్టర్ రాజ్యలక్ష్మి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉన్నారు.

# శిక్షణ పొందిన సెంట్రింగ్ అభ్యర్థులకు సర్టిఫికేట్లు అందజేత



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ వికారాబాద్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యుల కుటుంబ సభ్యులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా 6 రోజులు సెంట్రింగ్ వర్క్ పై శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సర్టిఫికెట్స్ అందజేశారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందుబాటులో ఉంటూ ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో చురుకుగా పాల్గొని పేద మహిళలకు ఇందిర ఇండ్ల నిర్మాణంలో తగిన సహాయ సహకారం అందించాలని డిఆర్డిఓ శ్రీనివాస్ వివరించారు. సెంట్రింగ్ శిక్షణ పొందిన అభ్యర్థులకు లోన్ మంజూరు గురించి ఎల్‌డిఎం యాదగిరి బ్యాంకు ద్వారా చేయవలసిన పనుల గురించి తెలియజేశారు. అదేవిధంగా హౌసింగ్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమంలో ఈ సెంట్రింగ్ శిక్షణ పొందిన అభ్యర్థులకు లబ్ధిదారులతో అనుసంధానం చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హౌసింగ్ పీడీ దశరథ్ వివరించారు. పిఎంఈజిపి ద్వారా బ్యాంకు రుణం పొంది సబ్సిడీ పొందేలా తగిన తోడ్పాటు అందిస్తామని డిఉం డిఐసి మహేశ్వర్ వివరించారు ఉద్యామ్ ఆధార్ రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తి చేయాలని పాన్ కార్డు ఆధార్ కార్డు, ఆధార్, మొబైల్ నెంబర్, బ్యాంక్ అకౌంట్లకు లింకు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డిపిఎం- కొమరయ్య, అన్ని డివిజన్‌ల హౌసింగ్ డిఈలు, ఎపిఎం-కిష్టప్ప, సిసి-రాములు పాల్గొన్నారు.

# అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిలిపి వేయాలి



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 3):** కొడంగల్ మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలోని సర్వే నెం.5 ప్రభుత్వ భూమిలో అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిలిపి వేయాలని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందించారు. సర్వే నెం.5 ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన దుద్యాల ఆనందం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ పూర్వీకుల ద్వారా వచ్చిన బొందల గడ్డ ప్రాంతంలో అక్రమ ఇంటి నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కల్పనకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో ఫిరంగి శ్రీను, గుంతల లక్ష్మప్ప, ఫిరంగి ఇస్వప్ప, మల్లప్ప, దస్తప్ప, అంజి, ఆనంద్, మల్లేశ్, బుగ్గప్ప, సాయిలు, రాజు తదితరులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ప్రచారం..



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 03):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్. టి.రామ్మోహన్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు,పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి,ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, హైదరాబాద్ అభివృద్ధికి బలం చేకూర్చాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోండి : ఎంఈఓ పాండు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 03) విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమనగల్లు ఎంఈఓ పాండు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గదులలో ఎలాంటి స్క్రాప్ మెటీరియల్ నిలువ ఉంచ వద్దని ఉంటే వాటిని అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా తీర్మానం చేసి తొలగించాలని జిల్లా విద్యాధికారి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వివరించారు. ప్రధానోపాధ్యాయులు వెంటనే చర్యలు చేపట్టి తరగతి గదులను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సూచించారు.

# ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతేగాని స్పందించరా సారూ..!

▶▶ మాడ్గుల – ఆమనగల్లు ఆర్అండ్‌బి డబుల్‌రోడ్డు మలుపులవద్ద ప్రమాదకరంగా కంపచెట్లు ▶▶ ఎదురెదురు వాహనాలు కనిపించక తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడుతున్న వాహనదారులు ▶▶ ఆర్ అండ్ బి అధికారులు స్పందించి నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే డబుల్‌రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు, పిచ్చిమొక్కలు తొలగింపజేయాలంటున్న స్థానికులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 03): నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే మాడ్గుల – ఆమనగల్లు డబుల్‌రోడ్డు గతకొంత కాలంగా నిర్వాహణ కొరవడి పలుచోట్ల రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు, పిచ్చిమొక్కలు ప్రమాదకరంగా మారాయి. గతంలో మాడ్గుల – బంగారుగడ్డ మధ్యలోని ఈ రహదారి పక్కన ప్రమాదకరంగా మారిన కంపచెట్లను మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సైదులు ప్రత్యేకచొరవచూపి జెసిబి యంత్రాల సహాయంతో తొలగింపజేయడంతో వాహనదారులు, ప్రయాణీకులంతా ఆనందం వ్యక్తం చేస్తూ అప్పట్లో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గతకొన్నేండ్ల కాలంగా ఈ రహదారి నిర్వాహణ గురించి అటు ఆర్ అండ్ బి అధికారులు, ఇటు పోలీసుశాఖ పట్టించుకోకపోవడంతో ప్రధానంగా అవురుపల్లి పోచమ్మ దేవాలయం మలుపువద్ద, నల్లవారిపల్లి గేట్ ముందుతో పాటు మాడ్గుల చెరువుకట్ట సమీపంలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి ఎదురెదురు వాహనాలు కనిపించనివిధంగా తయారైంది. దీంతో ఈ రహదారిపై ప్రయాణించే ఆర్టీసి బస్సులు మొదలు, కార్లు, ద్విచక్రవాహనదారులంతా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రాకపోలకు సాగిస్తూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతేగాని సంబంధితశాఖ అధికారులు స్పందించరా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి ఆమనగల్లు – మాడ్గుల డబుల్‌రోడ్డులో ప్రమాదకరంగా మారిన కంపచెట్లు, పిచ్చిమొక్కలు తొలగింపజేసేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## చేవెళ్ల మిర్జాగూడ దుర్ఘటన పునరావృతం కాకుండా రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి : భీమ్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 03)చేవెళ్ల మిర్జా గుడా వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వారికి అప్ప జంక్షన్– మన్నెగూడ (ఎన్ హెచ్–163) రోడ్డు విస్తరణ సాధన సమితి సభ్యుడు భీమ్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిత్యము ఈ రోడ్డు లో ప్రమాదాలు జరగడానికి కారణం అప్ప జంక్షన్– మన్నెగూడ వరకు గల రోడ్డు చిన్నదిగా ఉండడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు . ప్రమాదాలను అరికట్టడానికి రోడ్డును విస్తరణ పనులను గత పాలకులు విస్మరించి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను ఆదాయ వనరులుగా మాత్రమే చూశారన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో గత పాలకులు ప్రస్తుతం పరిపాలిస్తున్న నాయకులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు నెత్తి నోరు మొత్తుకున్న కూడా అభివృద్ధి చేద్దామనే ధ్యాస పరిపాలించిన నాయకులలో కొంత అయినా కనపడలేదు అని మండిపడ్డారు. ప్రతినిత్యం ఈ రోడ్డు మార్గం ప్రయాణాలు కొనసాగిస్తూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. వాళ్ల కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్న దానికి కారణము సోయిలేని పాలకులే కారణమన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ కుటుంబాల జరిగిన అన్యాయాన్ని ఎవరు తీర్చలేనిది. సామాజిక స్పృహ తో జాతీయ రహదారుల విస్తరణ కమిటీ సభ్యులుగా తాము విసిగిపోయి. పాలకులలో చలనం రాదని ప్రజలలో చైతన్యం తేవడానికి పోరాట మార్గాన్ని ఎంచుకున్నామన్నారు. తమ కమిటీ ఏర్పడి గత ఆరు నెలలుగా ఈ ప్రాంత ప్రజలలో అవగాహన కార్యక్రమాలను చేపడుతూ. రోడ్డు విస్తరణ ప్రాముఖ్యతను మరియు దానికి గల సాంకేతిక అడ్డంకులను తొలగించడానికి అధికారులతో ప్రభుత్వ నాయకులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతున్నామని అన్నారు . ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల, వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. రాజధాని నగరానికి కూతవేటు దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోలేకపోవడం విచారించదగిన విషయం అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నానా హడావిడి చేసి ప్రెస్ మీట్ లు పెట్టి సంతాప తెలుపుతున్నామని చెప్పి చేతులు దులుపుకొని వెళ్ళిపోతున్నారు తప్ప. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు మాత్రం చేపట్టడం లేదన్నారు. రోడ్డు విస్తరణ సాధన సమితి ద్వారా ప్రజలలో అవగాహన తెచ్చి రోడ్డు విస్తరణ ప్రాముఖ్యత గురించి అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో గల స్టేను ఎత్తి వేయించుటలో తమ కమిటీ సభ్యులు కృషి చేయడం జరిగింది అన్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డు విస్తరణను వేగవంతం చేసి.ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల ఆర్థిక సహాయం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 03) ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కంబాలపల్లి బజారయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు సురిగిమల్ల శేఖర్ ద్వారా మృతుని కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కంబాలపల్లి చంద్రయ్య, శ్రీకాంత్, మహేందర్, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావుకు ఉప్పల వెంకటేష్ పరామర్శ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్03) మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సోమవారం పరామర్శించారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతిచెందగా హైదరాబాదులోని ఆయన నివాసంలో హరీష్ రావును కలిసి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉప్పల వెంకటేష్ వెంట జేఏసీ ఓయూ కరాటే రాజు నాయక్, తలకొండపల్లి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్03)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ పద్మ శ్రీ హిల్స్ లో 35 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ పనులను కార్పొరేషన్ డి ఇ యాదయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ లతో కలిసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ప్రతినిధి పాపయ్య యాదవ్. ఈ సందర్భంగా పాపయ్య యాదవ్ మాట్లాడుతూ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ హిల్స్ కాలనీ అధ్యక్షుడు, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

– ఏడిఈ సిహెచ్ బాలకృష్ణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 03) విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటూ నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నట్లు ఆమనగల్లు ఏడీఈ సిహెచ్ బాలకృష్ణ చెప్పారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల వినియోగదారుల నుండి ట్రాన్స్ఫార్మర్ లో వోల్టేజి, మీటర్ల కేటగిరి, పేర్ల మార్పు సమస్యలపై ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. అందులో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని ఉన్నతాధికారులకు నివేదించారు. అనంతరం ఏడీఈ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. లో వోల్టేజీ సమస్య నివారణకు నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సమస్యలు ఉంటే వినియోగదారులు సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ లు నరేందర్, విజయ్ కుమార్, శ్రీనివాసరావు, లైన్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, సిబ్బంది అశోక్, శేఖర్, మోజం, భాను, వినియోగదారులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం పూజలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 3): కార్తీకమాసం సందర్భంగా చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. కార్తీకమాసంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడంతో అంత శుభమే జరుగుతుందని భక్తుల నమ్మకం.కార్తీకమాసం సందర్భంగా ఆలయాలన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వెదజల్లుతున్నాయి.

## వ్యక్తి అదృశ్యం



గండిపేట్. మేజర్ న్యూస్ (నవంబర్ 03) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.ఆర్ టోపీకాన అపార్ట్మెంట్ ప్లాట్ నెంబర్ 301 నుండి నాగభూషణం రెడ్డి అనే వ్యక్తి వయసు 65 సం. ఆదివారం రాత్రి 8: 20 గంటలకు ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లారని కుటుంబ సభ్యులు తెలిపారు. చీకటి పడిన ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల తెలిసిన వారి ఇండ్లలో వెతకగా ఎక్కడ లేకపోవడంతో. నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎవరికైనా నాగభూషణం రెడ్డి ఆచూకీ తెలిస్తే నార్సింగి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

సమాచారం ఇవ్వవలసిన నెంబర్లు:
9490617189, 9491039034

# తాండూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై పడిన గుంత...

● పట్టించుకోని ఆర్అండ్బీ అధికారులు

● ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 03)ః

తాండూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై పెద్దేముల్ మండల గాజీపూర్ పెట్రోల్ పంపు వద్ద రోడ్డు మధ్యన గుంత పడి ప్రతి నిత్యం ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్న ఆర్అండ్బీ అధికారులు పట్టించుకోక పోవడం సిగ్గు చేటని పలు గ్రామాల ప్రయాణికులు మండి పడుతున్నారు. రోడ్ల పై పడిన గుంతలల్లో వహణ దారులు కింద పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోక పోవడం ఎంత వరకు న్యాయ మంటున్నారు. ఇంతకు ఆర్అండ్బీ అధికారులు ఉన్నారా ? లేదా ?అని పలు గ్రామాల ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.



పెద్దేముల్ మండల గాజీపూర్ వద్ద ప్రధాన రహదారిపై పడిన గుంత

పెద్దేముల్ మండలగ గాజీపూర్ వద్ద ప్రధాన రహదారిపై రోడ్డు మధ్యన గుంత పడి సుమారు ఇరువై రోజుల నుండి ప్రయాణికులు రాత్రి, పగలు ఇబ్బందులు పడుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని అంటున్నారు. ప్రతి నిత్యం ఈ ప్రధాన రహదారిపై సంగారెడ్డి, జహిరాబాద్, వికారాబాద్, నాగులపల్లి, రోంపల్లి, బంట్వరం, మోమిన్పేట, భీదర్తో పాటు వివిధ గ్రామాలకు వెళ్లె ఆర్టీసీ బస్సులతో పాటు వందల సంఖ్యలో వహనాలు తిరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో అనుకోని ప్రమాదం జరిగిన ప్రాణాలు పోవడం తప్ప మరో మార్గం లేదని అంటున్నారు. ఇప్పటికైన అధికారులు, పాలకులు పట్టించుకోని వెంటనే రోడ్డు పై ప్రమాదంగా మారిన గుంతను మూయించాలని పలు గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

# గుండ్లపోచంపల్లి ఆర్వోపై కండ్లకోయ వాసుల ఫిర్యాదు

**అవినీతి,అధికార దుర్వినియోగంపై సీడీఎంఏకు విన్నపం**

మేడ్చల్,మేజర్ న్యూస్(నవంబర్ 3):

గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఆర్వో శ్రీనివాస్ గౌడ్ అవినీతి, అధికార దుర్వినియోగాలకు పాల్పడుతున్నాడని కండ్లకోయ పట్టణ వాసులు ఆరోపించారు. ఈ మేరకు వారు సోమవారం హైదరాబాద్లోని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్యాలయానికి ఫిర్యాదు సమర్పించారు. వారి ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం,.. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఏ చిన్న పనికైనా లంచాలు వసూలు చేస్తున్నాడని, డబ్బు ఇవ్వని పౌరుల ఫైళ్లు రోజులు తరబడి నిలిపివేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తెలిపారు. ఇల్లు నంబర్, ఆస్తి మార్పిడి, మ్యుటేషన్ వంటి పనులు కూడా ప్రతిఫలం లేకుండా జరగడం లేదని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు అదే చోట కొనసాగుతూ అధికార మదంతో వ్యవహరిస్తున్నాడని, ఇది నియమావళికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ పీచుపీచాల వల్ల పదవిలో కొనసాగుతూ,.. ప్రజలపై ఒత్తిడి తెస్తున్నాడని ఫిర్యాదులో ఆరోపించారు. అంతేకాక, పట్టణ పరిధిలోని ఒక ప్రముఖ హొటల్ డ్రైనేజీ నీటిని చెరువులో కలిపేందుకు పైపులైన్ నిర్మాణానికి రూ.లక్షలు తీసుకొని అనుమతులు ఇచ్చాడని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సీడీఎంఏ గారు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.ఇక ఫిర్యాదు చేసిన తర్వాత ఆర్వో తనకు అనుకూలంగా ఉన్న స్థానిక నాయకులతో కలిసి అదే అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి



ఫిర్యాదు చేయించి, ఫిర్యాదుదారులను బెదిరిస్తున్నాడని వాసులు తెలిపారు. "మీరు ఎవరికీ ఫిర్యాదు చేసినా నాకు ఏమీ చేయలేరు" అంటూ అధికార అహంకారంతో ప్రవర్తిస్తున్నాడని అన్నారు. కండ్లకోయ పట్టణ వాసులు సీడీఎంఏని కోరుతూ, "అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ఆర్వోపై వెంటనే దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి" అని విన్నవించారు. ఫిర్యాదు చేసిన వారిలో వెంకటేష్, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో

# పేదోడి సొంతింటి కల సాకారం

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్**

శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 3):

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తెలిపారు. సోమవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేశవరం గ్రామంలో రాగుల అర్చన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి, ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజల ఆశయాలే ప్రభుత్వ దిశ - నర్సింలు యాదవ్:**

ఈ సందర్భంగా నర్సింలు యాదవ్ మాట్లాడుతూ,.. రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. పేదవారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇల్లు, విద్య, ఆరోగ్యం వంటి రంగాలలో పేద ప్రజల కలలను సాకారం చేస్తుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం, మేడ్చల్ ఏ-బ్లాక్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, గోనె మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోనె హనుమంత్ రెడ్డి, ఇర్రి రవీందర్ రెడ్డి, విశ్వేశ్ గుప్తా, శిల్పా యాదగిరి, బస్వా రెడ్డి, గడ్డం రమేష్, వీరేశం గుప్తా, బాల నరసింహ, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, నర్సింగరావు, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పనులు కావలసి రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

● 2026- 27 సంవత్సరం పనుల మంజురు కోసం గ్రామ సభలు ● టీఏలు విజయ్, శ్రావణ్కుమార్



పెద్దేముల్లో ఉపాధి గ్రామ సభలో మాట్లాడుతున్న టీఏ శ్రావణ్గౌడ్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 03)ః

పంట పోలాల్లో ఉపాధి హమి పనులు కావలసి రైతులు గ్రామ సభల్లో పనులను నమోదు చేసుకోవాలి ఉపాధి హమి టెక్నికల్ అసిస్టేంట్ విజయ్, శ్రావణ్గౌడ్లు తెలియచేశారు. సోమవారం పెద్దేముల్ మండల మంబాపూర్, మారేపల్లితండా, పెద్దేముల్ గ్రామాలల్లో 2026- 27 సంవత్సర ఉపాధి పనుల మంజురుపై గ్రామ సభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధి అధికారులు మాట్లాడుతూ పనులు కావలసిన రైతులు ఉపాధి కార్యాలయంలో పనులు నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉపాధిలో ఇంకుడు గుంతలు , నాడప్ కంపోస్టుషెడ్, మ్యాజిక్ ఫండ్స్, పాణాదులు, ఫారంఫండ్స్, మేకల షేడ్, ఎడ్ల కోటాలు ఉన్నాయని కావలసిన రైతులు పనుల పేరుతో పాటు రైతుల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అవసరం ఉన్న రైతులు మాత్రమే నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో పెద్దేముల్, మంబాపూర్ గ్రామ పంచాయతి కార్యదర్శులు లాలప్ప, సంజీవ్, పెద్దేముల్ మాజీ సర్పంచ్ కిషన్రావు, ఫీల్డ్ అసిస్టేంటులు వెంకటయ్య, రాములు, ఆనందంతో పాటు రైతులు తదితరులు పాల్గోన్నారు.

# బస్సు ప్రమాదంలో మృతిచెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల ఇంట్లో తీవ్ర విషాదం

● పెద్ద సంఖ్యలో మృతురాళ్ల ఇంటికి చేరుకున్న జనం.

● ఎక్కడ చూసినా రోదనలు కన్నీళ్ల పర్వం



మృతిచెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల మృతదేహాల వద్ద రోదిస్తున్న మహిళలు.

**తాండూరు ,మేజర్ న్యూస్(నవంబర్ 03):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మిర్జాగూడలో జరిగిన బస్సు ప్రమాదంలో తందూరుకు చెందిన ముగ్గురు అక్కచెల్లెళ్లు మృతి చెందిన సంఘటనలో వారి మృత దేహాలు సోమవారం సాయంత్రం తాండూరు పట్టణానికి చేరుకున్నాయి. పట్టణంలోని వడ్డెర గల్లీలో నివాసం ఉండే వారి ఇంటికి మృతదేహాలు చేరుకోవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలతో పాటు ముఖ్యంగా మహిళలు చేరుకున్నారు. ఆ ప్రాంతం అంత సోమవారం రాత్రి కన్నీరు మున్నీరుతో రోదనలు వినిపించాయి. ఈ బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఐన తనూషా, సాయిప్రియ, నందిని మృతి చెందిన విషయం తెలిసిందే.వారి మృతదేహాలు ఇంటికి రాగానే తల్లిదండ్రుల తోపాటు అక్కడికి చేరుకున్న పలువురు రోదించారు.తల్లిదండ్రులు స్పృహ కోలిపోయారు. వెంటనే పక్కకు ఉన్నవారు ధైర్యం చెప్పడంతో రోదించారు.ఈ సందర్భంగా తాండూరు పట్టణానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు వారి ఇంటికి చేరుకుని పరామర్శించారు.

